

* "ఆంధ్రభూమి" సంక్రాంతి ప్రత్యేక అనుబంధం *

పైడి సంక్రాంతి

కాంతి పుంజము వచ్చి కావుర మ్మొనరించు
కోళ్ళు సేయుచు కొత్త గిత్తలందు
పొరుపమ్మంతయు ప్రేమలు కట్టుక వచ్చి
కావగు నెజ, కుక్కుటమ్ములందు
దాక్షిణ్య మంతయు తరలి వచ్చి వసించు
వంట రై తుల యింటి పంచలందు
హాస్య మంతయు నాట్య మాడుకో కొల్లలై
మఱదల్ల నురుచిరాధరములందు
కొత్త ధాన్యంపు పొంగలిన్ కొసరి యడుగ
మాటి మాటికి తాను మోమోటుడిన
చిన్న చిన్నగ కా చోటు చేసి కొనును
అత్తవా రింటి కొత్తల్లునందు కుత్తు

—పైడిపాటి సుబ్బరామశాస్త్రి

పరమ పవిత్రమైన సంక్రాంతి పండుగ

సంక్రాంతి పండుగ బ్రాహ్మణులకు చాలా ముఖ్యమైన పండుగ. దీనినే మకర సంక్రమణం అనికూడా అంటారు. అంటే సూర్యుడు మకరంలో ప్రవేశించిన దిన మన్నమాట. ఈ రోజు సర్వదినం. కారణమేమంటే దక్షిణాయన ప్రారంభం నుండి (సుమారు జూలై 16) వ్యవసాయ చారులకు పనులు ప్రారంభమవుతాయి అప్పటినుంచి డిసెంబరు మధ్య వరకు కష్టించి పంటలు పండించి,జనవరి 14కు ఇంటిలో చేర్చుకొని ఆనందంగా ఉంటారు. వారి శ్రమ ఫలించిందనే సంతోషంతో పండుగ చేసుకుంటారు. డిసెంబరు 16 నుంచే స్త్రీలు, పిల్లలు ఇండ్లను శుభ్రపరచటం. ప్రతి వీరోధిలో రోగములు వచ్చును. బ్రాహ్మణులకు వాహనము కలుగును

సంక్రాంతి పురుష నిర్ణయం

శ్లో॥ త్రిశ్చీర్షం ద్విముఖంచైవ చతుర్హస్తం త్రిపాదకం. త్రినేత్రకం.
లంబకర్ణం రక్తదంతం. లంబభూతిర్ధ నాశికం
అష్టబాహు ద్విపాదంచ, వికృతం కృష్ణవర్ణం.
శతయోజన మౌన్నత్యం, విస్తీర్ణం ద్వాదశస్మృతం
ఏవం రూపం సవిజ్ఞేయం. నిరాంత్రి పురుషలక్షణం"

"ఇందుకుదానం"

శ్లో॥ తిలస్నాన తిలో ద్వర్తి, తిలహోమతిలో దకే తిల శుక్తిస్సిలదానం చక్రడిలాః పావనాశనాః,

మరియు దానమునకు దేశకాల పాత్రములు ముఖ్యములనియుక్తులయితి

(మిగతా రేవ పేజీలో)

తణికెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి

గుమ్మంలో ముగ్గులు, గొబ్బిళ్లు పెట్టడం చేస్తూ ఉంటారు. ఈ ఉత్తరాయణ పుణ్యకాలంలో గంగా సింధూ గోదావరి మొదలైన పుణ్యనదుల్లో స్నానం చేయాలని పెద్దలు నిర్ణయించివారు. ఉత్తరాయణంలో మరణించిన వారికి పుణ్యలోకప్రాప్తి కలుగుతుందని అందుకనే భీష్ముడు అంపశయ్యపైన నడుకొని ఉత్తరాయణ పుణ్యకాలంకొరకు నిరీక్షించినట్లు భారతంలో చెప్పబడింది. ఈ ఉత్తరాయణంనుండే మాఘాది పంచకమని వివాహాది శుభకార్యములు కూడా చేస్తూ ఉంటారు. అందువల్లనే సంక్రాంతి పండుగకు బంధువులను, ముఖ్యంగా అల్లుళ్ళను పిలవడం, వారికి బహుమతులిచ్చి తృప్తిపరచడం జరుగుతుంది. భోగివాడు సంక్రాంతివాడు భారతీయులు పేడుకలు చేసుకుంటారు నేడు నాడు గోపూజ చేస్తారు. కారణమేమిటంటే పశువులు కూడా రైతులకు వ్యవసాయానికి సహాయం చేస్తాయి. అందుకనే వాటినిగూడా గౌరవించడ మన్నమాట.

ప్రతి సంవత్సరం సంక్రాంతి పురుషుడు ఒక్కొక్క ఆకారంలో ప్రవేశిస్తాడు. ఈ సంవత్సరం మకర సంక్రమణ ప్రవేశం 14-1-1969న ఉదయం 1-22 గంటలకు ప్రవేశం. ఆ సమయంలో పంచమీతిథి. పూర్వ ఫల్గుణీ నక్షత్రం. సౌభాగ్యయోగం యోగం కాలాకరణం మీనలగ్నం. సోమవారం కావటంచేత వ్యాపారస్తులకు లాభం కలుగుతుంది. పంటలు బాగుండాయి.

కాని సామాన్య ప్రజానీకానికి అకలి బాధలుంటాయి. యుద్ధభీతి కలుగుతుంది. వెండి బంగారాలు కనిపించవు గరలు పెరుగును జన నష్టము కలుగును స్త్రీలకు హానికలుగును నీమానంటులకు ఉత్సాహముండదు. అగ్నిభయం రాజదండన భీతికలుగును ఉత్తరదేశమునకు అరిష్టము కలుగును పశువులకు

జీవితం: కొన్ని మధురమైన అనుభూతులు

నేనుజీవితాన్ని ఎప్పుడూ ప్రేమించాను. హేమంతకాలమనని వసంతకాలమనీ. నాఉద్దేశంలో జీవితం ఎప్పుడూ జీవించదగ్గది. నాకు చుట్టూ ఉన్న మనుష్యులతో అప్పుడప్పుడు పేచీవస్తుంది. అయితే వెంటనే మరచి పోతాను. కారణం: జీవితం ప్రవాహం. నిన్న ఉదయం నదిలో రేగినసుళ్ళు ఇవాళ లేకపోవచ్చు. ఇవాళ నదియొక్క ప్రవాహం ఎంతో ప్రశాంతంగా ఉండవొచ్చు. జీవితమూ అంతే. పంధొమ్మిదివందలముపై పొమ్మిదిలో శాంతారాం తీసిన "ఆర్మీ" చిత్రం చూసారు కదూ "లైఫ్ ఈజ్ ఫర్ లివింగ్" అంటాడు ఆ మహానుభావుడు. ఈ వాక్యాన్ని ప్రతిఒక్కరూ అట్టమీదరాసుకునిగోడకు కొట్టుకోవడం మంచిది.

సూళ్ళూరుపేటలో రైలు ప్రమాదం జరిగిన రోజున నేను ఆ వూళ్ళోనే ఉన్నాను. ప్రమాదం సంభవించిన బండి వెంటనే బయలుదేరిన ట్రయిన్లో నేను బయలుదేరాను. అసలు మొదటి రైలులోనే వెళ్దామనుకున్నాను. కాని దేవతలు చూపించిన కటాక్షం వల్ల దాన్లో బయలుదేరలేదు. ఆరోజు రాత్రి సూళ్ళూరుపేటలో నేనుచూసిన దృశ్యం భాషద్వారా చెప్పడంకష్టం. ఎవడో తెలుగు కవి, పర్యవసాన పనికిరానికవా లేక, పనికిరాని పర్యవసానకవా? అన్నాడే అలాగ కాళ్ళూ కీళ్లూ పక్కమై కీనాశుడివాతబద్ధ వారువందలు. మరోస్త్రీ అయితే అప్పుడే అక్కడే మూర్ఛపోయేది. నేను మొదట బ్రహ్మాండమైన షాక్ తిన్నా తరవాత తెప్పరిల్లాను. వైద్యసహాయం సమృద్ధిగా నొచ్చేవరకూ అక్కడే ఉండి నాకు తోచిన సహాయం అందించాను. అంతా వొచ్చాక నేను తప్పుకున్నాను. నాఎరిమితులు నాకు తెలుసు దూరంగా పారిపోయి ఆ గరికపచ్చమైదానాల్లో గుండెలు బద్దలయ్యేటట్టు బోరుమని ఏడ్చాను మరణించిన వారికోసం. ఆ మైదానాల్లో పిచ్చిగా తృప్తిగా నవ్వాను. నేనింకా బతికి ఉన్నానని శ్రీ శ్రీ వాక్యం జ్ఞాపకం ఉందికదూ? ఇవాళ ప్రతికిల్లో ఏవాళ శీర్షిక ఏమిటంటే మనమింకా బతికిపుండటమే అంటాడు. ఎంత అందమైన భావం!

అమిత్యాన ఒకరోజు కారులో ఎక్కడికో వెళ్తున్నాను. పరే, చూడవల్సిన ప్రాంతం చూసేసి. ఇంటికి మరలి వొస్తున్నాం. నేను కారులో కూర్చొకుండానే డ్రైవర్ కార్ స్టార్ట్ చేశాడు నేను కూర్చున్నానను కున్నాడు పాపం. అతనితప్పులేదు ఒకకాలువాది కారు లోపల వుంది. నైపుణ్యంగా గబుక్కున కాలు బయటకు లాగేసి ఒక పెద్ద గండం తప్పించుకున్నాను నలుగురూ ఆ డ్రైవరును కేకవెయ్యబోయారు నేను వెంటనే వారించాను జీవితం ఎంత అమూల్యమైనదో ఈ సంఘటనల వల్ల మళ్లీ ఇంకోసారి బోధపడుతుంది. లేక పోతే యాంత్రికంగా బతికేసి పాడాగా ఊపిరి పీల్చేసి కాలాన్ని నెట్టేస్తాం. కారులో రెండోసారి కూర్చొనే ముందు ఒకసారి ఆకాశం వైపు చూశాను చుట్టూఉన్న

శ్రీమతి శ్రీరాజ్యం సిన్హా

చెట్లవైపు చూశాను. పిట్టల అరుపులు విన్నాను. లైఫ్ ఈజ్ ఫర్ లివింగ్ అనుకుని కూర్చున్నాను

"మాతృభూమి" పత్రిక మూసేసిన రోజు నాకింకా బాగాజ్ఞాపకం. నలుగురు అంటూ కళ్ళలో నీళ్లు పెట్టుకుని నిలబడ్డారు. వాళ్లరక్తంలోరక్తం వాళ్ల హృదయంలో హృదయం- పత్రిక మూసివేయ బడుతుంటే ఎవరికి బాధగా ఉండదు? నాకూ వొణుకుగానే ఉంది. కాని నాలో ఒక భాగం మాత్రం నన్ను మందలిస్తున్నట్లుగా ఫీలయ్యాను. వెంటనే ఆరు రూపాయిల పళ్లోడీలు తెప్పించాను. అందర్నీ పిలిచాను. "రండి ఈ ఫలహారం చేయండి. ఈ కాఫీతాగండి. మనం విడిపోతున్నాం. తలోరకం తలోదారి అయిపోతాం అయినా నిబ్బరంగా ఉండండి ఎప్పుడూతీపితింటూ ఏ మావుడూ ఉండలేడుకదూ. అలాగేజీవితం కూడా. సుందరస్వప్నాలు కరగిపోక తప్పదు. చిరునవ్వు నవ్వండి. నిటారుగా నిలబడండి. జీవితం ఎప్పుడూ ఎక్స్పరిమెంటు పద్ధతిలోనే సాగుతుంది. ఇవాళ మనం ఎదుర్కొంటున్న సమస్య కాస్త పెద్దది. అయితేనేం వీటన్నిటిని తట్టుకున్నప్పుడే మనం ఏదైనా సాధించగలం" అన్నాను అన్ని మొహాలూ వికసించాయి. వర్షం కురిసి వెలిసిపోయింది. ఆరోజు నాతో పనిచేసినవారు ఇవాళ చాలా మంచి ఉద్యోగాల్లో ఉన్నారు!

ఈజీవితాన్ని ప్రేమించే గుణం నాకు మొదటినించే ఉంది. అయితే శాంతి నిశ్శబ్దం వెళ్ళాక ఈ గుణం లభించింది. నా సహాధ్యాయి సునీత ఎక్కడపుందో ఇప్పుడు నాకుతెలియదు. కాని, కొంతవరకూ నాజీవితాన్ని నిశ్శబ్దంగా "ఇన్ ఫ్లుయన్సు" చేసిన వాళ్ళలో ఆమె ఒకతె లేకపోతే బ్రేఫాయిడుతో నేను మంచంలో ఉంటే మరొకళ్ళు అయితే నాకు పడిలమడలు దూరం ఉండేవారు. ఆమె దీపావళి రోజున కూడా నన్ను విడవలేదు.

కృష్ణశాస్త్రిగారు ఎప్పుడూ అంటారు నాకింకా మరో నూరేళ్ళు బతకాలని ఉంది అని. ఆయన్ని చూస్తే, నాకందుకే గౌరవమూ. సరదాకూడా. రుజ-జరా వీటిమీద ఆయన వేసాడో యుద్ధం ప్రకటించారు,

ప్రపంచ దేశాలన్నీ నేడు భారత దేశానికి నివాళులు పట్టడానికి కూడా ఇదే కారణం. నైనా ముక్కరులు దేశాన్ని యుద్ధంలోకి ఈడ్చిన రోజున ఎక్కడాకూడా "వేనిక" లేదు. ఒక్కసారి అంతా ఆకాశమెత్తు పెరిగారు ఈ దేశంకోసం ప్రజాస్వామ్య విధానంలో మామూలుమనిషి బతుకుమీద ప్రేమతో అతుకులకొలదీ ముందుకురికారు. జీవితాన్ని ప్రేమించనివాడు త్యాగంచేయలేడు పదివేలు నైనాలువచ్చి నాభారత దేశం భయపడదు. అని రుజువుచేశారు. పారతంత్ర్యంలో ఉన్న దేశానికి స్వాతంత్ర్యం పొందిన దేశానికి ఇదే తేడా. నలభై రెండులో మద్రాసులో జనం ఎలా భయపడ్డారు. బాంబులు పడతాయని! అభయం ఇవాళవేదీ? అప్పటికుంటేటిపిల్లలు ఇవాళ సింహాలయ్యారు.

నేను జీవితాన్ని ప్రేమించడం సునీత ద్వారా నేర్చుకున్నానన్నాను కదూ. చిన్న కరెక్షను-అసలు నా దృక్పథాన్ని పూర్తిగా మార్చివేసింది. నాకు కొత్త భావాల కళ్ళజోడు ఇచ్చింది నా భర్త శ్రీ విజయకుమార్ సిన్హా ఎంతటి విశిష్ట వ్యక్తిత్వం అయినది. పిపీలికలో కూడా బ్రహ్మను చూడగల మనస్వి. రెండు రోజులు జ్వరంవస్తే పెద్ద మార్టర్ లా తిరుగుతారు కొందరు. నాకు దగ్గుగా ఉందండి నాకు జలుబుగా ఉందండి అని సిగ్గులేకుండా నలుగురితో చెప్పుకుని సెల్ఫ్ పిటీలో, సెల్ఫ్ లవ్ లో పడతారు. నాభర్త దేశంకోసం పదిహేడేళ్ళజైల్లో గడిపారు. లేశమైనా చలించకుండా ఎంత మనోనిబ్బరం! ఎన్ని తుపాకులు ఎన్ని కత్తులాలు. ఆయన జీవితంలో దేనికీ తల వొగ్గలేదు. మర్రిచెట్టులా నిలబడ్డారు. మరి ఇన్నాళ్ళు, ఇన్నేళ్ళు జైల్లో ఉన్నందుకు ఆయనలో ఏమైనా బిట్టర్ నెస్ ఉందా? లేదని చెప్పడానికి నాకెంతో గర్వంగాఉంది. "రాజ్యం" అంటారు ఆయన కళ్ళలో శాంతితో. ఇవాళకంటె రేపు ఎప్పుడూ బాగుంటుంది. మీ తెలుగుకవి గురజాడకూడా అదే అన్నాడు ఎక్కడో. దేనికీభయం! ఎప్పుడో మనం నిర్లక్ష్యంగా పారేసిన చింతపిక్కలనుండి ఎన్ని వృక్షాలు మొలిచాయి! మానవ జీవితం కూడా అంతే. మానవజీవితం గమన ప్రధానమైనది. ఆకాశంవైపు నిశ్శబ్దంగా పెరిగే చెట్టు లాంటిది. పడిగా ముందుకుదూకే పదిలాంటిది అంటారు. ఆయన మెరిసే కళ్ళతో కిటికీలోనుంచి ఆకాశంవైపు చూస్తూ "చాలు భగవాన్" జన్మజన్మలకూ నీకు నాకృతజ్ఞత తీరదు గొప్పది. ప్రేమించదగ్గది అనుకుంటాను. అక్షరాలలో ఎద అంతా అమృతభావాలతో నిండిపోతుంది.

ఆధునిక కావ్యాల్లో కవి సమయాలు

సృష్టికి ప్రతిసృష్టిగదా కావ్యజగత్తు సృష్టిని ఏ ఒక్క భగవంతుడో తన మహా తర సంకల్పబలంచేత కల్పించాడేమో కాని కావ్యజగత్తుమాత్రం ఏ ఒక్కకవి కల్పనాకాదు. అది అనేక మంది భావుకుల సమష్టి సౌందర్య సామ్రాజ్యం. అనాదినుండీ కవుల్లో ప్రతి ఒక్కడూ స్వతంత్రుడే. రెండోవాడ్ని ఒప్పుకోడు ప్రతివాడికీ అంతోయింతో స్వకపోల [illegible] నాశక్తి వుండనే వుంది. ఆకాశపు [illegible] లోకి తన చేతనైనంతదూరం భావాల పావురాల్లను ఎగరేసి స్వేచ్ఛావిహారం చేసినవాడే యథాశక్తి కాలానో లోకపు శోకాలనో పలికినవాడే కవితా సామ్రాజ్యంలో రాజుడాడింది ఆటగా, పాడింది పాటగా తిరుగులేని నిరంకుశత్వం చలాయించిన యీ మహా మహారీరులందరూ దేనికీ చలించలేదుగాని కవిసమయాలకు మాత్రం తలొగ్గక తప్పిందికాదు.

కావ్యంలో చంద్రవర్ణన యిష్టం లేకుంటే మానుకో లేక చేయవలసి వస్తే

"ఆకాశపుటెడారిలో కాళ్ళుతెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి"—

అని రాసుకో.

అంతేకాని చంద్రకాంత మణుల ప్రస్తక్తి తెచ్చావా. అవి చంద్రోదయంతో చిమ్మగిలి తీరవలసిందే. అందులో నీ యిష్టానిష్టాలతో నిమిత్తం లేదు.

చంద్రుడి ప్రస్తక్తి తెచ్చినా, మత్స్య సంగతి మరచిపో. దానిని చెప్పావా, జింకై కూచుంటుంది దాని కోసం అక్కడ ఒక ఉద్యానవనం సృష్టించవలసి వస్తుంది ఇక దానిమీద ఎంత దూరమైనా అల్లుకుపో; అంతుండదు నీమనసులో భావకల్పన తిగెలు సాగుతూనే వుంటుంది.

అలాగే చంద్రకాంత శిలా వితర్కిత చిమ్మగిలి ద్రవించి ప్రవాహమై తనలో విరహాతప్త నాయికమ ప్రతిఫలించుకుని నాయకుణ్ణి సమీపించేసరికి యిది ఏ అప్సరస్త్రీ హృదయంలోని వేదనాశకలం పరిగి ప్రేమవాకలు కష్టిదోనని అతను ఆశ్చర్యపడతాడు నీ భావన బంగారపు తీగలా యింకా సాగిపోతూనే వుంటుంది. అంటే కవిసమయాన్ని ఆధారం చేసుకుని చిత్రాతి చిత్రమైన కల్పన జరుగుతుంది. కల్పనాశిఖరాగ్రం చేరుకోటానికి వేసిన స్పటికశిలా మార్గంలో తొలిమెట్లు కాలోలు కవి పోలికలు అలంకారాలు,రూపకల్పనలూ అడుగడుగునా తగులుతుంటాయి ఆధునిక యుగంలోకూడా స్త్రీముఖాన్ని పోల్చటానికి చందుడిలో పద్మమో వస్తూనే వుంది. మరొక సుందరమైన ఉపమానం దొరకటంకష్టం సముద్రోద్భవుడుగా నదులను స్త్రీలగా భావించటం సూర్యుడికి పూర్వదిక్కనికి తేటికి పూబోటికి పెండ్లి చేయడంవంటి సంప్రదాయాలు కవి సమయాలకు చాలా దగ్గరచుట్టాలు హంసయానాల అందాలు కోకిల కూజితాల అనందాలు కూడా యీ కోవకు చెందినవే....పోతే నందనవనం, మేరునగం కైలాసం శివజటాజూటాగంగ చంద్రరేఖ. ఆకాశగంగ, పాలకడలి శేషతల్పం యివన్నీ ఏమిటి? వీటిలోని రైవాంశను ఒక్కటుణం అవతల పెడితే హిమాలయ సమీపంలో నుంచుని మనిషి నిలువుగా పైకిచూస్తే మహాశివునికి మనం చేసిన రూపకల్పన అంతా మన కండ్లముందు ప్రకృతిలో ప్రత్యక్షమవుతుంది. ఆ వెండికొండ ఆయన ధరించిన చంద్రరేఖ ఆకాశగంగ, వ్యోమకేళి పాశం.... అన్న బల్లపరుపుగా భూమ్మీదికి చూస్తే సముద్రంలో తెప్పలాతేలుతున్న మనదేశం ఆదిశేషుడైతే పైకి నిక్కపొడిచిన హిమాలయాలు ఆయన సహస్రఫణాలి ఇది నిజంగా భావనే అయితే బాగుండునే అనిపించేటంత మధురమైనకల్పన కవి చైతన్యస్థితిలో చూచినదానికి సమాధిస్థితిలో భావించిన దానికీ ఎంత సామ్యం ఉంది.!....కాని వీంలాభం మనం ఒప్పుకున్నా దేవతలు ఒప్పుకోరు కనుక వీటిలోని రైవాంశను తిరిగి ప్రతిష్టిద్దాం. అని ఏవైతేనేం, మనకు కవిత్వంలో ఉపయోగపడుతూనే వున్నైకదా అని సంతృప్తి పడదాం.

కవులు చేసిన బలమైన ఊహాలే కవి సమయాలు తనకునచ్చిన ఏ వస్తువైనా భావమైనా కవి పదలడు ఏదో ఒక పేరుతో దాన్ని కావ్యజగత్తులోకి ప్రవేశపెట్టుకుంటాడు. సృష్టిలోని అందమైన వస్తువులు అనందాన్ని కలిగించే భావాలు కవితా సామగ్రిగా రూపొందాయి. యిట్లా వచ్చినవే-చందుడూ, వెన్నెల, పూలు, మకరందం, తేంటు వసంతము కోకిల....యింకా యింకా అనేకం. అవి వచ్చేటప్పుడు అలంకారాల నల్లకిలీమీద ఎక్కి రావడంచేత, మన ఊహలను చక్కలిగింతలు పెడతై, తరతరాలుగా అనేక మహాకవుల కల్పనాశక్తి కవిసమయాలుగా. సంప్రదాయాలుగా. కవితా సామగ్రిగా మనకు సంక్రమించింది. ఇది ఒక అమూల్యమైన సంపద.

దీనిని ఆధునికులు ఎలా ఆదరించారో ఏమేమి పంచుకున్నారో చూద్దాం. ఆధునికులంటే ఆనాటి ముత్యాల సరం నుండి యిటీవల వచనగేయ రూపం వచ్చేవరకు-కొద్దోగొప్పో సంప్రదాయానికి ఎదురు తిరిగి కొత్తపోకడలుపోయిన వారు అనుకుందాం. వీరిలో చాలా వరకు పూర్వకవి సమయాలను వాడు

(మిగతా రేవ పేజీలో)

కుందుర్తి

స్కెచ్: మాయతెలియని మనస్సు

గంట గణగణ లాడించుకుంటూ వీధిలోనుంచి ఒక సైకిలు వెళ్లిపోయింది.

పుస్తకాలు సర్దుకుని "కాలేజీ కెడుతున్నానమ్మా!" అంది రమణ.

"ఆదివారం కాలేజీఏమిటమ్మాయి?" అమమానంగా ప్రశ్నించారు రమణ తండ్రి జగన్నాథం గారు.

"పరీక్షలు దగ్గర పడుతున్నాయి నాన్నా. ఇంకా కోర్సులు కాలేదు. అందుకని ప్రైవేటు క్లాసు పెట్టేరు" అని సమాధాన పరచింది, తండ్రిని రమణ.

వీధిలోకి వచ్చి సందు చివర నిలచి వున్న రిక్షాను చూసి, రమ్మన్నట్టుగా చెయ్యి వూపింది. వెంటనే రిక్షా వచ్చింది. ఆమె ఎక్కింది. ఫలానా పోటుకని ఆమె చెప్పలేదు. అతడు అడుగలేదు. రిక్షా తిన్నగా పోయి సినిమాహాలు దగ్గర ఆగింది. ఆమె రిక్షా దిగి, ఒక రిజర్వుడు టిక్కట్టును తీసుకొని హాలులోకి పోయి కూర్చుంది, ఆమె కళ్లు ఎవరికోసమో వెతుకుతున్నాయి. లైట్లు ఆర్పి వేశారు. ఆట ప్రారంభమైంది. ఆమె ఒకనిట్టూర్పు విడచింది.

"రమా!" పన్నని పిలుపు వినిపించిందామెకు.

"వచ్చేశావా రాజా! నీకోసం చూసి, చూసి నిజంగా కళ్లు కాయలు కాశాయనుకో!" అంది.

"అలాగా? అయితే యిప్పుడా కాయలు పళ్లుగా మారాయన్నమాట!" అన్నాడు రాజారావు.

"ఇంకా మారకుండా వుంటాయా- నిన్ను చూశాక?" ఎదురుప్రశ్న వేసింది రమణ.

"ఏమీ....చూడనియ్యి...." అంటూ ఆమె కళ్లు ముద్దాడేడు రాజారావు.

* * *

ఒకరోజు సాయంకాలం పార్కులో ఓ ప్రక్కగా, జనం ఎక్కువగా లేని

ఎ. ఎస్. సుబ్రహ్మణ్యం

చోట కూర్చున్నారు. రాజారావు, రమణ.

"ఇవాళ నాకెవడో ప్రేమలేఖ ఒకటి రాశాడు చదువు" అంటూ అందించింది రమణ

రాజారావు ఆలేఖ నందుకొని, బిగ్గరగా చదవ వారంభించాడు-

"రమణ గారికి-
నమస్తే!

మిమ్మల్ని చూచిన వెంటనే మీమీద నాకొక విధమైన అభిమానం ఏర్పడింది. "ప్రేమ" అంటే ఏమిటో నాకు తెలియదు. తెలియని సదాన్ని వాడటం అంత సమంజసమైన పనికాదు. నాకు మీపై అభిమానం ఏర్పడటానికి కారణం ఏమిటి? అని నన్ను నేను ప్రశ్నించుకుంటేనా కొక సమాధానం లభించదు.

ఆ రోజు మీరు మీ స్నేహితురాలితో కాలేజీలో ఎగ్జిబిషన్ చూచి ఇంటికి వెడుతుంటే పలుకరించాను. మీ పేరు అడిగేను. చెప్పలేదు. "మీరు చదువుకున్నవారు. దారే పోయే వాళ్లను ఆపి. పేరూ, వూరూ, వివరాలు అడిగితే చెప్పే మూర్ఖు లెవరూ వుండరని గ్రహించగలరను కుంటాను" అన్నారు. మీరు చెప్పిందీ —నిజమే! కాని.....ఏంచెయ్యను. మీమీద నాకున్న అభిమానం నన్నల్లా అడిగించింది. మీతో స్నేహం చెయ్యాలని కుతూహలంగావుంది నా పేరు శ్రీనివాసరావు. నేను ఫైనలు బి. ఏ. క్లాసు చదువుతున్నాను. సమాధానం, దయచేసి. ఇందులో జతపరచబడిన నా స్వంత చిరునామా గల కవరుద్వారా తెలియపరచండి" అంటూ ముగించాడు రాజారావు

ఉత్తరం చదవటం ముగించి, రాజారావు ఒక చిరునవ్వు నవ్వేడు. "ఎవరో అతడు!" అన్నాడు. తనలో అనుకొన్నట్లుగా.

"చిరునామావుందిగా" అంది రమణ సమాధానంగా.

"అయితే.....అతనొకసారి నిన్ను పలుకరించాడన్నమాట" అన్నాడు రాజారావు ఏదో ఆలోచిస్తూ.

"అతను వ్రాసింది అబద్ధంకాదు" అంది రమణ సహజంగా

"అయితే - రేపే సమాధానం వ్రాయి-" నాకు కూడా నీమీద అభిమానం అని" అన్నాడు రాజారావు

(మిగతా రేవ పేజీలో)

అదృష్టం మీముందు వరంచేచవచ్చు - ఒకసారి ఎదిపి ప్రయత్నించరు ?

పారితోషిక ప్రదర్శనంలో

"పనామా సిగరెట్టు" పవిలియన్‌కు విచ్చేయండి.

(పదర్శన కార్యాలయానికి ఎదురుగా)

బహుమతి కూపను స్కీము క్రింద అనేక ఆకర్షణీయమైన

బహుమతులు ఇవ్వబడుతున్నాయి.

ఎక్కువేమీ చెల్లించకుండా పనామా సిగరెట్ ప్యాకెట్టును కొని దిగువ తెలిపిన

బహుమతులకుగాను బహుమతి కూపన్‌ను పొందండి.

			మార్కెట్ ధర
1-వ	బహుమతి :	హిమాలక్స్ రెఫ్రిజరేటర్	రు. 1,180-00
2-వ	బహుమతి :	బెతిరాడ్ రేడియో 6 వాల్వులు 4 బ్యాండ్	రు. 595-00
3-వ	బహుమతి :	గోద్రెజ్ స్టోర్ వెల్ అలమారు - 4 షెల్ఫులతో	రు. 275-00
4-వ	బహుమతి :	ఉషా డొమెస్టిక్ డిలక్స్ ఫుట్ కుట్టుమిషను	రు. 243-00
5-వ	బహుమతి :	హెర్క్యులెస్ సైకిలు, నీటు, గంట, స్టాండుతో పూర్తి సైకిలు	రు. 200-00
6-వ	బహుమతి :	సోఫా కమ్ బెడ్	రు. 190-00
7-వ	బహుమతి :	ఉషా డిస్టిల్లామాట్ పెడెస్టల్ ఆసులేటింగ్ పంకా	రు, 180-00
8-వ	బహుమతి :	జనతా రేడియో	రు. 180-00
9-వ	బహుమతి :	బల్లితోసహా 4 ఉక్కు మడత కుర్చీలు	రు. 180-00
10-వ	బహుమతి :	do	రు. 120-00
11-వ	బహుమతి :	do	రు. 110-00
12-వ	బహుమతి :	ఎనిమిది రోజుల వైండింగ్ గడియారం	రు. 90-00
13-వ	బహుమతి :	ఈగల్ ఫ్లాస్కు	రు. 40-00
		మొత్తం	రు, 3,480-00

ఇవిగాకుండా, ఈ రోజున మాత్రం కొనే ప్రతి ఒక్కరికి ఉచితంగా

" బుక్ మ్యాచెస్ " ఇవ్వబడును.

ఎగ్జిబిషన్ పూర్తయిన మరుసటి రోజున "డ్రా" జరుగును.

"డ్రా" జరిగిన తర్వాత ఒక నెలలోగా గెలుపొందిన వారు తమ తమ బహుమతులను తీసుకుపోని పక్షంలో అవి ఏదైనా ఒకసంస్థకు విరాళంగా ఇవ్వబడును ఆ తర్వాత ముందు గెలుపొందినవారికి వాటిపై హక్కు ఉండదు.

బహుమతి పొందిన కూపన్ రెండవ భాగం పోయినచో పనామా సిగరెట్ డిస్ట్రిబ్యూటర్ల బాధ్యత ఏమీ ఉండదు

డిస్ట్రిబ్యూటర్లు:

జి. ఎమ్. డోవి

"మెహరూ మనోర్"

బోర్గులకుంట. హైదరాబాద్

సౌభాగ్యమైన వివాహాలు, ఆచరణలు

రచన: శ్రీ అవ్వారు చక్రధరరావు

స్త్రీ పురుషుల జీవితాల్లో వివాహం అనేది ఒక గొప్పశుభ కార్యంగా మన పూర్వులనే నిర్వర్తించబడింది. మానవ కోటిలో ప్రత్యేకంగా ఈశుభ కార్యాన్ని అనాదిమంది ఈనాటి వరకు యుగ యుగాలగతించిపోయినాసాంప్రదాయాలకు అనుగుణంగా ఇంకా మనం శుభదాయకంగా జరుపుకుంటూ ఉన్నాము పురాతన గ్రంథాలు వేదవేదాంగాలు. భారత రామాయణాదులు అన్నీ వివులంగా వర్ణించినట్లయితే "కళ్యాణానికి" ఆదిలో ఎంతెనా సమాజంలో స్థానం కలిగించారు జీవితంలో అలంకార పాయమైన ఈ వివాహాలకు అధునాతనంగా చాలా చరిత్ర ఉంది అంతేకాదు. సాంప్రదాయాలు కూడా ఉన్నాయి వివిధ ప్రాంతాల్లో వివిధ రీతులుగా ముచ్చటగా జరిపించుకునేవి వివాహాలు భార్యాభర్తలప్రేమ ఆనందము అనురాగము ఇవన్నీ మిళితమై నంతానరూపంగా తయారైనదే వివాహం యొక్క ఫలదాయకం

తల్లిదండ్రుల ఆదరాభిమానాలతో ముచ్చటగా అల్లారు ముద్దుగా పెరిగి పెద్దవాళ్లుఅయి నవయువకులుగా మారి నవరసాన్ని వలకపోసి జీవిత ఆస్వాధ్యాన్ని పీల్చడానికి మనస్సు సగ్గాలు త్రోంచుకుని ముందంజవేస్తుంది ఈవయస్సులో అసలుమానవ జీవితంలో పెండ్లి ఒక ప్రత్యేక ఘటన రెండు హృదయాలను మిళితం చేయడానికి అధునాతన రీత్యా ఎన్నో ప్రతిబంధకాలు ఏర్పరచబడ్డాయి. యువతీ యువకుల రహస్యజ్ఞాన వాంఛను అణచి పెట్టడానికి ఎన్ని ప్రతిబంధకాలు ఏర్పరచినా. విధిరాతను ఎవ్వరునూ, ఏ విధంగానూ తప్పించలేరని అంటూ ఉంటారు. ఈ విషయం కలిగాయో అదేవిధంగా మోహము-కామము రెండు సృష్టింపబడాయి. రాధాకృష్ణులే ధర్మార్థ కామాలనేవి మానవ జాతికి, ప్రాణికోటికి సహజమైనవని వివరిస్తూ కొన్ని జీవితాలకే స్వస్తి చెప్పవలసి వచ్చింది సత్వరజస్తమోగుణాలు మొదలుగాగల ఇరువై అయిదు గుణాలతో ఈ ప్రపంచం నడవబడుతూఉంది కొంతమంది ఇటువంటి గుణాలను బంధించి మానవజీవిత పురోగమనానికి అడ్డుగోడలు కడుతూ ఉంటారు. పుష్పాలు వికసించడం ప్రకృతిసిద్ధం. మకరందాన్ని గ్రోలడానికి తేనటీగలు ఝుంకారాలు చేస్తూ పుష్పాల చుటూ భ్రమించడంవాటివిధి చంద్రుని చూడగానే కమలం వికసించడం సూర్యాస్తమయానికి పద్మం ముడుచుకోవడం, సూర్యోదయానికి వకళించడం వాటివిధి. రాత్రింబవళ్ళు వెలుగుచీకట్లు ప్రకృతి సిద్ధమైనవి. వయస్సు పులకరించగానే కోర్కెలు ఉద్భవించడం పతిప్రాప్తికి సహజసిద్ధమైనది కామము జనించడానికి ప్రకృతిలో వివిధ రూపాలుగా తయారైన గుణాలే ప్రధానం. శిశువుపుట్టగా కెవ్వుమని ఏడ్వడం ఎవరు నేర్పారు? అదే విధంగా కోర్కెలు యవ్వనం పులకరించగానే ఉద్భవిసూ వుంటాయి ప్రకృతి సిద్ధమైన వాంఛ నెరవేరడానికి రెండు హృదయాలు కలవాలి అదే బంధనం అన్నారు. అదే శారీరకమైన తీర్చి తపోనిష్ఠ రెండు హృదయాల్లో దేదీప్యమానంగా వెలుగొందే అగ్నిగోళాలుఅవే. పవిత్రమైన ప్రేమానందాలు ఓలలాడించే ఈమనోభావాలకు ఒకహద్దు అనేది ఏర్పరిచారు మన పెద్దలు.

ప్రాచీన కాలంలో వివాహాలు ఏ విధంగా జరిగేవో, ఆధునిక కాలంలో వివాహాలు ఏవిధంగా జరుగుతున్నాయో ఒక్కసారి సింహావలోకనం చెసినట్లయితే "వివాహం" యొక్క మాటకు విలువేపోయిందని చెప్పాలి. పాతిక చెప్పులజతలు తెగిపోగానే ఒక్క వివాహం నిశ్చయం అయ్యేదే కాదని అంటూ ఉండటం ఈనాటికి కూడా వింటూ ఉంటాము. నూరేళ్ళ పంటగా నిర్ణయించబడిన ఈ వివాహానికి ఎంతో స్థానం ఉండేది ప్రాచీనకాలంలో కళ్యాణానికి కావలసిన కార్యక్రమాలను అన్నీ చక్కదిద్దుకుంటూ మేళతాళాలతో వచ్చుటి పందిట్లో పెద్దల సమక్షంలో ముచ్చటగా పదిరోజులు దేదీప్యమానంగా జరిపించిన పెండ్లిండ్లు కూడా ఉన్నాయి.

యవ్వనము ప్రమీపించి యుక్త వయస్సుకు వచ్చిన కన్యను తగిన వరునికిచ్చి వివాహము చెయ్యని తండ్రి బ్రాహ్మణుణ్ని చంపినంత పాపము అనుభవించిన వాడవుతాడని మహాభారతము వివరిస్తూంది. అందువల్ల వివాహాలు నిర్ణీతమైన వయస్సులోనే జరిపించ వలెనని అర్థమౌతూ ఉంది. ఇటువంటి వివాహాలు మన ప్రాచీన పద్ధతుల దృష్ట్యా ఎనిమిది విధాలుగా వివరించబడ్డాయి అందులో బ్రహ్మ, ప్రజాపతి, దేవ, రిషి, గాంధర్వ వివాహాలు అయిదు ప్రధానంగా గుర్తించబడ్డాయి. పెండ్లి ఒక కన్యకు నిర్ధారణ అయిన తరువాత, పెండ్లి కుమారుడు పెండ్లి జరగకముందే మరణిస్తే, ఆ కన్యను పెండ్లి కుమారుని సోదరునికి ఇచ్చి వివాహము చెయ్యవలెనని మనువు చెబుతాడు (శ్లోకం 69 70) కన్యను ధనంతో కొనడం పూర్తిగా తప్పు అని మహాభారతం వివరిస్తూ ఉంది. ఇటువంటి వివాహం మొదటి వర్గానికి చెందిన బిరుదుకిరాదు. ధనాన్ని వేరుపరచి స్త్రీని ఎప్పుడూ తల్లితండ్రులు అత్తమామలు సోదర సోదరులు అభిమానంతోను ఆప్యాయతతోను చూడటంవల్ల నిలువెత్తు బంగారంతో నింపినట్లుగా భావించవచ్చునట. ఇటీవలగా సమాజంలో బాహాటంగా ప్రబలియున్న కట్నాలు, కానుకలు ఆనాటి నుండి ద్వేషింపబడుతున్నాయనిఅర్థమౌతుంది వివాహం ఎంతవరకూ ఆత్మబంధువుల్లోనే నిశ్చయింపబడాలని వేరొకచోట వివరించ బడింది ఎంతవరకు బంధుత్వంలోనే ప్రేమ వాత్సల్యం అభిమానంకలిగి ఉంటాయనడం సహజం ఇటీవలగా సమాజంలో జనించిన ప్రణయవివాహాలు ముందుముందు ఎంతవరకు రాణిస్తాయో గ్రహించవలసిఉంది. వర్ణేతర వివాహాలు కొన్నికొన్ని సమయాల్లో ఎదురు తిరగవచ్చు - కొన్నికొన్ని సమయాల్లో కలిసిరావచ్చు పూర్వంవర్ణేతరవివాహాలు ఒక్క క్షత్రియ కులంలోనే జరిగేవి క్షత్రియుడు యుద్ధరంగంలో జరిగేవి యోధానుయోధుడు కావడం వల్ల వాళ్ళు సహజమైనబలమో, ధైర్యమో, కండపుష్టియో సామాన్య స్త్రీ జనాన్ని ఆకర్షించే అట్టి వర్ణాంతర వివాహాలు జరిపించుకోవడం సహజమయ్యేది. వారి లోకంలో ప్రణయ వివాహాలు సంభవించడం క్రొత్తగా వాస్తవానికి భంగం కలగవచ్చు, స్త్రీ ఎంత సౌందర్యవతియైన, ఎంత ఉన్నత కుల సంభూతురాలైనా, అధిక విద్యావేత్త అయినా ఆమెకు కావలసినది పురుషుని అందచందాలు ప్రధానంగాకాదు, గృహిణికి కావలసినది గృహపంపద, ఐశ్వర్యము, భర్త యొక్క అనురాగము, అవ్యాయత మొదలైనవన్నీ కూడా ఎంచుకోవాలి. సమాజంలో అందచందాలే ప్రధానంగా భావించకుండా జీవన గమనానికికూడ కొన్ని లక్ష్యాలు ఎన్నుకోవాలి యవ్వనం సంప్రాప్తించి నప్పుడు వళ్ళు మురిపించే ఆ భ్రాంతి వీటన్నిటిని వేరు చేస్తాయి. పురుషుల వాంఛ కేవలం స్త్రీ సౌందర్యానికి, స్త్రీలవాంఛ పురుషుల సౌందర్యానికి వాంఛించడమేతప్ప కుటుంబ వ్యవహారాలు. స్థితి, పరిస్థితులకు స్థానం లభించదు. అందువల్లనే వివాహాలు నిశ్చయించేటప్పుడు పదిమంది పెద్దల సమక్షంలో ఒప్పందాలు జరుగుతూ ఉంటాయి. అటువంటి వివాహాలే చాలావరకు రాణిస్తూ ఉంటాయి. ఉదాహరణకు ద్రౌపతి సీతాదేవి వివాహాలు, వివాహ విషయం వీరు పెద్దలు నిశ్చయించిన ప్రకారం ఒక నిర్దిష్ట కాళ్యాన్ని ప్రదర్శించిన వారితోనే పరిణయ మాడారు, కన్యలకుతామంతట తాము వివాహాలు నిశ్చయించుటకు స్వతంత్రించినమెడల, శీలము గుణాగుణములు ఆచార వ్యవహారములు గమనించక కేవలము అందచందాలనే ఎన్నుకొని, పెండ్లి అయిన పిదప అష్టకష్టాలకు లోనవ్వవలసి వస్తుందని కొంత మంది అభిప్రాయం. "గృహవత్నీ యధాసౌ" అని అంటారు పెద్దలు. అనగా గృహమునకు భర్త యెట్టివాడో భార్య కూడా అటువంటిదే.

ప్రాచీన కావ్యాల్లో వివాహాది విషయాలను కవులు ఏ విధంగా వర్ణించారో గ్రహిస్తే ఆనాటి ఆచార వ్యవహారాలు, వివాహ అచ్చాలు మనకు గోచరిస్తాయి. మహాభారతము రామాయణం మొదలైనటువంటి మహాగ్రంథాల్లోనే గాక చక్కగా పెండ్లి ఘట్టాలను వివరించిన ఘట్టాలు ఇంకా చాలా ఉన్నాయి. అవి పూర్తిగా ఆనాటి వివాహ సంబంధాల్లో పద్ధతులు అక్షరాలు అన్నీ వివరించనేయ బడ్డాయి. నకవి అయినా సమాజంలో ఉండే పద్ధతులను, ప్రకృతి పరిశీలనలు, ప్రణయోపాసనలు మనస్తత్వ చిత్రనలు. సంఘ వ్యవహారాలు అన్నీ ఆధారంగా తీసుకుని కావ్యాన్ని వ్రాయడానికి ఉపక్రమిస్తాడు. అట్టివాటి వల్ల వ్యక్తులు గతించి పోయినా రాబోయే తరాలకు ప్రాచీన సంప్రదాయాలను తెలుసుకోవడానికి వీలుకలుగుతుంది. ఆధునిక పద్ధతులకు ప్రాచీన పద్ధతులను జతపరచిపోల్చి చూచుట సమంత సమంజసముకాదని కొందరు ఎంచవచ్చు. సంఘమే మారుపునకి ఆదర్శమయినప్పుడు మన పద్ధతులు భిన్నంగా నడవవలసినదని ఎన్నయా చెప్పరు పెద్దలయొక్క అనుగుణాదల్లోనే మెసలుట సమంజసమనిపించుకోదు లేకపోలేదు. మానవుల అభిప్రాయాలు, నూరిసి సంఘ పరిణామములు పూర్తిగా కూలంకషంగా తెలుసుకోవాలి అంటే చాలాతరమ గ్రంథాలే ఆధారం. కృతయుగములో వివాహాములు కావరాపు, త్రేతాయుగములో వివాహాములు కొన్నిచోట్ల కావ్యవానికి అనుగుణంగా ఉండవచ్చు. లేకపోతే ఏవాడోసంఘంలో మానవులు నిర్మాణ ఇటువంటి కట్టుబాట్లకు తావుఉండేదికాదు. మానవులైనము తాముగా నిర్వహించిన సుకృత దుష్కృత కర్మలననుసరించే ఈ వివాహబంధం ఏర్పడుతుంది మానవుల శుభాశుభ కర్మలన్నింటికిగ్రహచారాలు నిమిత్త మాత్రములు పూర్వజన్మ సుకృతాను సారము వివాహబంధనలు ఏర్పడ

మా కాతాదార్లకు, మిత్రులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

అనుమతిపొందిన ముఖ్యడీలర్లు:

ఫిలిప్స్ : రేడియోలు, దీపాలు ఫిటింగ్స్

బ్లూస్టార్: వాటర్ కూలర్స్, బాటిల్ కూలర్స్

రాకోల్డ్ : వాటర్ హీటర్స్, అప్లయన్సెస్

ఫెడర్స్ : రూమ్ ఎయిర్-కండిషనర్స్

ఎమ్సన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

రాష్ట్రపతిరోడ్, :o: సికిందరాబాద్

ఫోన్ : 72232

సంక్రాంతి సందర్భంగా

మా హృదయ పూర్వక

—శుభాకాంక్షలు—



బెల్దె ఇంజనీరింగ్ కంపెనీ

144, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

ఫోన్ : 72488 తంతి : BELDE

రాలీస్ ఫ్యాన్స్‌కు

(టేబుల్, పెడెస్టల్, ఎగ్జాస్ట్)

ఆంధ్రప్రదేశ్ అంతటికి డిస్ట్రిబ్యూటర్లు

హైదరాబాదులోని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో మా 1236 నెంబరు స్టాలుకు విచ్చేయవలసినదిగా కోరుతున్నాము

ఆధునిక కావ్యాల్లో కవి సమయాలు

(రేవ పేజీ తరువాయి)

కున్నవారేఅయితే అన్నిదన్నడు పాత మీద మరి విసుగుపుట్టి కాబోలు

"వసంతం వచ్చిందంటున్నారే మచ్చాసు నగరంలోకి,

ఏదీ కోకిలారావం వినిపించటంలేదే! అని నిగ్గతీశారు ఆధునికుల్లో కాల్పనిక పద్ధతికి చెందిన ప్రేమకవులు వీటిని దాదాపు పూర్తిగా నమ్మిపాటించారు. వారి తరువాత వచ్చిన అత్యాధునికులు నమ్మక పాటించారు నమ్మక పాటించట మంటే వాటి విషయం పరిస్తావించి వ్యతిరేకంగా మాట్లాడటం: వాసవదత్తానికి దగ్గరలో వయసిస్తూ తమకు కావలసిన సంకేతాలన్నీ నిత్యజీవితంలో నుండి క్రొత్తగా సృష్టించుకుంటూ క్రొత్త సంప్రదాయాలనుపర్వరచాలనే తహతహలో వారి వ్యతిరేకత వెల్లడించారు.

"ఏముంది?
కొమ్మలు తలలూపగ
కమ్మని కోకిల కూజితాలకు
వెన్నెల విహారములకు
కన్నె గాలి కౌగిళ్ళకు
ఆశించి అర్థమైమై
ఆనందాశ్రులు నించే ఎడద
అరుణరాక అలావన
కదికాలం కాదంది"—

అన్నాడు అత్యాధునికుల ఆదిపురుషుల్లో ఒకకవి రోహిని ఐస్‌క్రీంకు చేర్చే సమయాన అర్థం, శుభం తెలుసుకోకుండా పాడే కోకిలను. మరొక కవి దుయ్యబట్టాడు అలాగే, ఎంకిదూరాన వున్నప్పుడు కూసే కోయిలబాగువో గెరుగదని నాయుడు విసుక్కుంటాడు. చంద్రునిలోని జింకను జింకలాగే వుంచదలచిన కవి.

"తూరుపుదాకా పాకిందపుడే వాలిన చంద్రుడి జింక ఎర్రని పేకువ చుక్కకు మెలకువ వచ్చింది రాకరాక" అని అంటే అది ఇష్టంలేని కవి అర్థంలోని విషకన్య సోయగంలాగ చంద్రునిలోని స్ఫోటకం మచ్చలాగ కలకాలం బ్రతకుతుతాను" అన్నాడు ఇటీవలి ఒక అత్యాధునిక కవి సంప్రదాయాన్ని ఎలా సార్థకం చేశాడో చూడండి:

"వర్షాకిముందు అందమైన ఇంద్రధనుస్సు
మన వాళ్ళానికి పర్యాయపదం
నరనం చేయటానికి మయూరాల్లేవు నగరంలో
అయితే అపుడే కేకులను తిన్న మనం కేకులమయ్యాం,"

వర్షం రాబోతుంటే నెమళ్ళు నగరంలో లేవే అని, మాటల్ని గతివిధి

చంద్రులకూ
.....
విళ్ళలవెవలము విగువ మొలత్రాడు
మొహరీలు కామలు త్రెచ్చె
రామునకు
.....
బంగారు మురుగులు గొలుసులునూ
మురియు రౌకట్లు దెచ్చిరి రామ
చంద్రులకూ

ఇన్ని విధాలైన వగలు వాణ్యాలు మోయించి తెచ్చి సీతమ్మవారిని కూడ సింగారించి రాముల వారి వద్దకు వచ్చారు. గుర్రము ఎక్కి యీరొమ్మ వచ్చింది లేచి రావయ్యా గోత్ర చింతామణీ అంటూ

"అందలము యెక్కి ఈ యతివ వచ్చినది
అందమైన పెండ్లికొడుకా లేచి
రావయ్యా
మట్టెలు పిల్లెళ్ళ మగువ వచ్చింది
మదన కందర్పుడా లేచి రావయ్యా
మూడిదముల పెట్టి ముదతి వచ్చింది
చుక్కల్లో చంద్రుడా లేచి
రావయ్యా
కంకణముల పెట్టి కాంత వచ్చింది
కలవారి అల్లుడా లేచి రావయ్యా
అన్ని సొమ్ములు పెట్టి అతివ వచ్చింది
ఆ సీత నాథుడా లేచి రావయ్యా
అంటే ఊరకే వస్తాడా ? ఆయన కోర్కెలు ఇంతకు మించి వవిధంగా ఉన్నాయో చూడండి.

ధర్మ నరుకులు రెండు జారి రెండు
లునూ
అరణమిస్తేగాని లేచిరానన్నెనూ
మంచి గంధపుచెక్క చుక్కలసాన
అరణమిస్తేగాని లేచి రాననెనూ
బంగారు గొలుసుతో పావురము సిట్ట
అరణమిస్తేగాని లేచిరాననెనూ
వెండి కాగులు తెచ్చి భమిడి
గోలెములు
అరణమిస్తేగాని లేచిరాననెనూ
పట్టెమంచముపరుపు శటులు దాసులు
అరణమిస్తేగాని లేచిరాననెనూ
ఉత్తర దక్షిణముల ధర్మాధులమంద
అరణమిస్తేగాని లేచిరాననెనూ
వంటభూములు వారి బోడుశాలు
నలూ
అరణమిస్తేగాని లేచిరాననెనూ

వీటన్నింటిని ఇవ్వడానికి జనకమహారాజు ఒప్పుకున్నాడు. అధిక సంపన్నుడు. మదన కందర్పు, కోటి సంపన్నుడు, అధిక భాగ్యవంతుడు కాబట్టి నీవు కోరినవన్నీ ఇస్తాను లేచి రావయ్యా అని ముద్దుగా బ్రతిమిలాడి పిలిస్తే వచ్చాడా?

"వెండి కాళ్ళిను మంచి వవిడి
కాళ్ళనూ
రామునికి మెడవేసి లాగిరవుడూ
అణిముత్యాలదె అమరవశాకము
ఆ సీత వేసెను రాముని మెడనూ
రంతిల్లుచునూ సీత దగ్గరకు వస్తే
సిగ్గుపడ్డ శ్రీరాములు చిగ్గువాలేనో
వెండి క్రొత్తు పనిడి
మెడమవేసి లాగితేగాని శ్రీరాములు
వారి అలక తీరలేదు. (ఇంకావుంది)

పరమ పవిత్రమైన సంక్రాంతి పండుగ

(రేవ పేజీ తరువాయి)

ప్రాయమునా అనగాయా కాలము లందుచేయదగినదానవిశేషములను చెప్పేటప్పుడు మకర సంక్రాంతి పుణ్యకాలంలో తనశక్తికొద్దీ దానంచేస్తే అనంతమైన ఫలము లభిస్తుందని ధర్మశాస్త్రాల్లో చెప్పబడింది కనుకనేకొందరు ఆస్తికులు కూష్మాండాది దానములను చేస్తూ ఉంటారు. మకర సంక్రాంతి నుండి సూర్యగమనంలో మార్పులు కలుగుతుంటాయి, కొంచెము కొంచెముగా ప్రొద్దు నిలుస్తూ ఉంటుంది.

మకర సంక్రాంతి మొదలు కొని కొందరు మకర స్నానము చేస్తూ ఉంటారు. సూర్యుడు మకరగతుడై ఉన్నప్పుడు ప్రయాగలోని త్రివేణీసంగమంలో స్నానంచేస్తే బ్రహ్మహత్యాది పాపాలైనాసరే పోతాయని మాము మహత్మ్యంలో చెప్పబడింది, ఏవిధముగా చూచినా మకర సంక్రాంతి సమస్తమైన పుణ్యాలకు అస్పదమైనది కనుక భారతీయులు ఈ సంక్రాంతిని పరమ పవిత్రమైనదిగా తలంచి స్నాన దానాది సత్కర్మ లాచరించి కృత కృత్యులవుతారు గనుక, ఈ సంక్రాంతి పండుగ, అన్ని పండుగలలోకి అన్ని పర్వాలలో ముఖ్యమైనదని ఋషులు నిర్ణయించినారు. గ్రహచారము చాలని వారు దైవజ్ఞుల సలహాల నమసరించి సంక్రమణమున దాన ధర్మాదుల నొనరించిన తద్గ్రహపీడాంతి కలుగునని జ్యోతిష శాస్త్రము శాసించు చున్నది. అట్లోనర్చుట ఈ మకర సంక్రాంతియందు ఒక విశేషము. ఇన్ని విధాల మకర సంక్రమణం పరమ పవిత్రమై ఉన్నది.

క్రొత్త వార్తాచిత్రం

అదళ్ళో భారత సైనికులను ప్రధానమంత్రి కలుసుకోవడం. రావల్పిండిలో భారత పాకిస్తాను దేశాల ప్రతినిధులు సమావేశ మవడం, యుద్ధకృషికి దోహదకారిగా ప్రమియం బహుమతి బాండ్ల విక్రయం యీ దృశ్యాలు యీ నెల 11 వ తేదీన దేశవ్యాప్తంగా విడులయ్యే భారత వార్తా చిత్రంలో వున్నాయి.

రక్షణఉత్పత్తుల పెంపుదల, అహమదాబాదులో యువకులకై ఫిల్ శిక్షణ కేంద్రం, ఢిల్లీలో పౌరరక్షణకృషి, యుద్ధకృషికి తోడ్పడాలని భారతీయ జనసంఘ్ ప్రమాణం స్వీకరించడం, శాంతిని కేర్తలో స్నాత కోత్సవం, లక్నోలో 37 వ అఖిలభారత విద్యామహోత్సవ—యీ మొదలైన దృశ్యాలను కూడా యిందులో చేర్చారు.

జనవరి 17 న శతజయంతి

అంధకారంలో ఆశాజ్యోతి స్వామీ వివేకానంద

1857 స్వాతంత్ర్య సమరం విఫలమైన పిదప భారతీయులలో ఆత్మవిశ్వాసం నశించింది. ప్రపంచంలో మనం ఎందుకూ కొరగాని వాళ్ళమనే భావం ఏర్పడింది. మనలను జయించిన ఆంగ్లేయులు మానవోత్తములనే నమ్మకం కలిగింది. భారతీయ భాషలమీద అయిష్టం. విదేశభాష మీద ఆసక్తి, భారతీయ అలవాట్లమీద అసహ్యం, ఆంగ్లేయుల అలవాట్లమీద అభిమానం, హిందూధర్మం మీద విరక్తి, ఆంగ్లేయుల మత విశ్వాసాలమీద అనురక్తి, తోటి భారతీయులమీద హీనభావం, సీమదొరలమీద గౌరవభావం- ఈరీతిలో భారతీయులమనస్సులు మారిపోయాయి. మనం అల్పులమనీ, పరాయివాళ్లు అధికులనీ భావించడం జరిగింది. ఈ దేశంలోని గొప్ప కుటుంబాలవారు తమ కుమారులను మూడవ యేటనే ఇంగ్లండు దేశానికి పంపించి అచటనే విద్యాభ్యాసం చేయించారు. తమ బాలురకు భారత

మన్నవ గిరిధరరావు

దేశపు గాలి సోకడం సహితం వారికిష్టం లేదు! ఒక ప్రముఖ భారతీయుడు ఇంగ్లండు దేశానికి పర్యటనార్థం వెళ్ళి, అచట ఒక సందర్భంలో తాను భారతదేశంలో జన్మించినందులకు సిగ్గుపడుతున్నానని అనడం గూడ జరిగింది!

ఇలా ఆత్మవిస్మృతి అనెడి అంధకారంలో ప్రజలుమునిగియున్న తరుణంలో జ్ఞాన భాస్కరుడుదయించాడు. చీకట్లను పారద్రోలాడు. భారతీయులలో ఆత్మవిశ్వాసాన్ని ప్రతిష్ఠాపన చేశాడు. హిందూ ధర్మం యొక్క విశిష్టతను దేశదేశాలలో చాటాడు. పాశ్చాత్య ప్రపంచం అతనికి హారతులు పట్టింది. ఆ మహామహితాత్ముడు యావద్భారతాన్ని పర్యటించి ఇంటింటా జ్ఞానజ్యోతులను వెలిగించాడు ఆ కారణజన్ముడే నరేంద్రనాథదత్తా. అతడే విశ్వవిజేత వివేకానందుడు!

గంగాయమునల సంగమము

కలకత్తాలోని సిమ్లాయనుపేటలో విశ్వనాథ దత్తా భువనేశ్వరీదేవి యను పుణ్యదంపతులకు దుందుభి నామ సంవత్సర పుష్యబహుళ సప్తమి సోమవారం నాడు (12-1-1863) నరేంద్రుడు జన్మించాడు. పెరిగి పెద్దవాడగుచున్న కొద్దీ పారమార్థిక చింతన ప్రస్ఫుటమవుతూ వచ్చింది, కళాశాలలో చదివే రోజుల్లో బ్రహ్మసమాజ నాయకులలో సన్నిహిత సాహచర్యం నెరపినాడు కాని "మీరు నాకు దేవుని చూపగలరా?" అన్న ప్రశ్నకు వారెవరూ జవాబు లభించలేదు.

నరేంద్రుడు మరొకరి వద్దకు వెళ్ళి తాము దేవుని చూచితిరా యని ప్రశ్నించాడు "ఔను నాయనా! నిన్ను చూచుచున్నట్లే భగవంతుని చూచుచున్నాను. ఇంతకంటె వేయిరెట్లుక్కువ విస్పష్టంగా చూచుచున్నాను. నీతో నేనెట్లు సంభాషిస్తున్నానో అట్లే భగవంతునితో సంభాషించవచ్చు కాని భగవంతునికై పరితపించువారెవరు? నిజముగా పరితపించిన భగవంతుడు ప్రత్యక్షమై తీరుతాడు అన్నాడు. లోకులు పిచ్చివాడని అనుకొనే ఆ అవతార పురుషుడే శ్రీరామకృష్ణ పరమహంస లేగదూడ తల్లి యొద్దకు చేరినట్లు నరేంద్రుడు రామకృష్ణుని సాన్నిధ్యంలోకి వెళ్ళాడు.

"చక్రవర్తి యొద్దకేగి కాయ గూరలడుగుతానా?

నరేంద్రుని తండ్రి దివంగతుడైనాడు ఇంట్లో. పస్తులుంటున్నారు. దారిద్ర్యబాధ నుండి తనను తప్పించవలసినదిగా నరేంద్రుడు రామకృష్ణుని కోరాడు కాళీదేవి ఆలయంలోకి వెళ్ళి జగజ్జననిని అడుగమని వంపాడు రామకృష్ణుడు నరేంద్రుడు ముమ్మారు జగన్మాతకడకు వెళ్ళి అడుగదలచిన విషయం మరచి "తల్లీ! నిర్మల జ్ఞాన భక్తి వైరాగ్యములను నాకు ప్రసాదింపు" మని ప్రార్థించాడు వెలుపలికి వచ్చి రామకృష్ణుని కలుసుకున్నాడు. దారిద్ర్యమును బాపుమని ప్రార్థించినావాయని యడుగగా. "భూమండలాధిపతి కడకేగి కూరగాయలడిగినట్లు జగజ్జనని యొద్దకేగి తుచ్ఛమైన ఐహిక భోగములను కోరదమా?" అన్నాడు! నరేంద్రుడు! కొలది కాలంలోనే నరేంద్రుడు కాషాయాంబరాలను ధరించివివేకానందుడుగా రూపొందాడు

'ఈ పటము మీరు గాకున్నను మీరేమైతిరి

ఆళ్వారు మహారాజు వివేకానందుని సమక్షంలో విగ్రహారాధనను హేళన చేస్తూ మాట్లాడాడు. అంతట వివేకానందుడు దివాను వైపు తిరిగి గోడకు వ్రేలాడుచున్న మహారాజు చిత్ర పటము వంక చూపుతూ" అది ఒక కాగితపు ముక్కయే గదా దానిపై నమ్మివేయమని "గద్దిస్తూ అన్నాడు. దివాను గడగడ వణకి పోయాడు. ఆ పని తాను చేయజాలనన్నాడు. వివేకానందుడు రాజువైపు తిరిగి "మహారాజా! ఈ పటము మీరు గాకున్నను మీరే అయినారు హిందువులగు మనము విగ్రహము ద్వారా భగవానుని అర్చిస్తున్నామే గాని రాళ్ళను రప్పలను పూజించుటలేదు" అని సందేహాన్ని వ్యక్తపరిచాడు

హైందవ ధర్మ విజయదుందుభి!

అది 1893 సంవత్సరము. అమెరికా సంయుక్త రాష్ట్రములలోని షికాగో నగరములో ప్రపంచ మత మహాసభ జరిగినది. సనాతన ధర్మమును సృష్టీకరించే బాధ్యతను 30 సంవత్సరాల యువకుడైన వివేకానందుడు స్వీకరించాడు "అమెరికా సోదర సోదరీమణులారా" యని అతడు చేసిన సంబోధనతో సభా సాగరము నుండి కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. స్వామి ఇలా ఉద్బోధించాడు:" వివిధ ప్రదేశములలో పుట్టిన నదులు సముద్రములో సంగమించునట్లే, వివిధ భావములలో మనుష్యులవలంబించు వివిధ ఆరాధనా మార్గములు సవ్యముగా కన్పించినను అపసవ్యముగా కన్పించినను సర్వేశ్వరునినే చేరుచున్నవి.... ఆత్మ జననమరణాతీతము, అద్వితీయము....మరణమనగా ఒక శరీరమును విడిచి మరియొక శరీరమును చాల్చుటయే— అహంకారము నశించినపుడు భగవత్సాక్షాత్కారము కల్గును".

సర్వమతములకు తల్లియైన సనాతన ధర్మమును అద్దములో చూపినట్లు వర్ణించిన వివేకానందుని వాక్పటిమను గూర్చి విఖ్యాత దినపత్రిక "న్యూయార్కు హెరాల్డు" సైతము ఇలా వ్రాసింది: "విశ్వమత మహాసభలలో వివేకానందుడు అగ్రగణ్యుడనుట నిర్వివాదము. అతని ప్రవచనములను వినిన పిదప అట్టి విద్వజ్జన నిలయమగు భారత దేశమునకు మన క్రైస్తవమత బోధకులను పంపుట ఎంత అవివేక మౌతెలుస్తున్నది." షికాగో నగర వీధులలో వివేకానందుని నిలువు పటములు అమ్మబడాయి. స్వామి వచనలతో ఎత్రికలు నిండిపోయాయి. భారతీయులలో ఆత్మ విశ్వాసానికి అంకురార్పణ జరిగింది!

స్వీయముక్తిని నేను కోరను!

అమెరికా, ఫ్రాన్సు, ఇంగ్లండు దేశాలలో పర్యటించి వివేకానందుడు మాతృదేశంలో అడుగు పెట్టాడు. ఆసేతుహిమనగ పర్యంతమూ పర్యటించి వివేకానందుడు భారత జాతిని ఉప్పొంగ జేశాడు, ఉత్సాహ పరచాడు కార్యరంగంలోకి దుమికించాడు దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికై అమూల్యములైన భావములను వెల్లడించాడు. వివిధ సందర్భాలలో వివేకానందుడు సోదర భారతీయులకు ఇలా ఉద్బోధించాడు:

"దేవుణ్ణి వెదకడానికి ఎక్కడికి పోతున్నావు? ఈకోటాను కోట్ల ప్రజలు దేవుళ్లు కారా? గంగానదీతీరంలో బావి త్రవ్వదలుస్తున్నావా? ఈప్రజల కష్టాలను ప్రేమించు, ఆరాధించు.... నిరుపేదలను చూచి వలవల ఏడ్చేవాడే మహాత్ముడు, లేనిచో వాడు దురాత్ముడే.... జాతి గుడిసెలలో నివసిస్తుందని గుర్తుంచుకొనండి.... ఈ భారత దేశంలో ఒక కుక్క యైనా దుర్భాధతో బాధ పడకుండు నంతవరకు మరల మరల పేయి సార్లయిన ఈ గడ్డమీద జన్మించి నమోద్ధరణకు శ్రమిస్తానేగాని స్వీయముక్తిని కోరను."

"అన్నిటికంటె మనుష్యుడు విలువైనవాడు"

"ఏజాతి అయినా ఉచ్చ దశకు రాగలిగిందంటే దానికి ఆదేశపు పార్లమెంటు వారు చేసే శాసనాలు కారణాలు కావు ఆ దేశపు ప్రజల శీలసంపదయే కారణం దేశంలో వున్న యావత్తు సంపదకంటె గూడా మనుష్యుల యొక్క విలువ అధికం. ఒకవేళ మనకు కావలసిన భౌతికావసరాలన్నిటినీ ప్రభుత్వం సమకూర్చిందనుకోండి. వాటిని సద్వినియోగ పర్చగల శీలవంతులైన వ్యక్తులేరి? కనుక మనుషులను తయారు చేయండి"

అనుకరణ ప్రమాదకరం!

అనుకరణ వాగరికత కాదు. నేను రాజు దుస్తులు ధరించినంత మాత్రాన రాజు నవుతానా? అనుకరణ అత్యున్నతికి లక్షణం కాదు, మానవుని యొక్క ఘోరమైన పతనాని కదిచిహ్నం. ఎప్పుడైతే వ్యక్తి తనను తాను అవహించుకుంటాడో అదే అతని చరమదశ ఎప్పుడైతే వ్యక్తి తన పూర్వులనుగూర్చి సిగ్గుపడతాడో, అదే అతని వినాశకాలం ఈ భారతీయ జీవన స్రవంతి నుంచి దూరము కాకండి, భారతీయులందరూ విదేశీయుల మాదిరిగా జీవిస్తే బాగుండునని కలలోనైనా భావించకండి."

ఎలాంటి విదేశ సహాయం మీద దేశం ఆధారపడ కూడదు. వ్యక్తులవలెనే జాతులు కూడ స్వయం శక్తిపై ఆధారపడాలి, అదే నిజమైన దేశభక్తి".

సోషలిజం పరిష్కార మార్గంకాదు

"సోషలిజం రాబోతున్నదని పలువురు భావిస్తున్నారు. ప్రజలకు తిండి గుడ్డా, విశ్రాంతి మొదలగు భౌతికావసరాలు కావలసిన మాట నిజమే. కాని ఈ వాగరికత గాని మరొక సాంఘిక వ్యవస్థ గాని, ధర్మం మీద, లేదా మనుష్యుల పత్రవర్తన మీద ఆధారపడక పోయినట్లయితే అది సుస్థిరంగా వుండగలదని హామీ ఎక్కడ వున్నది? ధర్మం మీద ఆధారపడండి. అది సమస్యయొక్క మూలములను శోధిస్తుంది"

ఆత్మవిశ్వాసం అన్నిటికంటె ప్రధానం

ఆత్మ విశ్వాస పూరితులగు కొలది మంది వ్యక్తుల చరిత్రయే ప్రపంచ చరిత్ర! — తనలో తనకు విశ్వాసం అన్నిటికంటె ముఖ్యం. మనఆలోచనలు ఎలావుంటాయో, మనం అలావుంటాం, "నేను ఎందుకూ కొరగాని వాడను నావల్ల ఏ పనీ గాదు" అని అనుకుంటే అలాగె తయారవుతాం. మేము భగవానుని బిడ్డలం! భగవదంశం మాలో వున్నది. అనంతమైన, అజేయమైన శక్తి మాలో వున్నది" అనే విశ్వాసం ప్రతి ఒక్కరూ కలిగి యుండాలి.

బలమే జీవనము, బలహీనతయే మరణము

మనకున్న సమస్యలలో ఇబ్బందులలో చాలా వాటికి బలహీనతయే కారణం, మొట్ట మొదట మన యువకులు శక్తివంతులయి వుండాలి. దేవుడు తరువాత సంగతి. యువకులైన మిత్రులారా! బలము కలిగి వుండండి. శక్తిసము పార్జన ద్వారా మోక్షానికి అర్హులవుతారు.

భారత దేశములో పెద్ద దోషం ఎక్కడ వున్న దంటే-అంతా ఆజ్ఞాపించే వాళ్లేగాని అనుసరించే వాళ్లు లేరు. మొదట ఆజ్ఞాపాలన నేర్చుకొనండి. ఆజ్ఞ దానంతటదే వస్తుంది.

ఆనందం యంత్రాలలో లేదు

మానవాళి యంత్రాల వల్ల ఆనందాన్ని పొందదు; పొంద జాలదు. ఆనందం మనస్సులో వుంటుంది; యంత్రాలలో కాదు. మనస్సు మీద సంపూర్ణ యాజమాన్యం వహించగల వాడు మాత్రమే ఆనందం పొందగలడు. ఒక తీగలో గుండా విద్యుచ్ఛక్తిని పంపిన వాడు లోకోత్తర పురుషుడని ఎందుకు అనుకోవాలి? ప్రకృతి అంతకంటే గొప్ప పనులను ప్రతిక్షణంలోనూ చేయడంలేదా? ఈ విశ్వంలో ప్రతి అణువు గూర్చి నీవు తెలుసుకోగలిగినా నీకు ఆనందం లభించదు, నిన్ను నీవు జయించు కొన్నపుడు మాత్రమే నీకు ఆనందం కల్గుతుంది.

అస్పృశ్యత ఒక జబ్బు

"నన్ను తాకకు" అనేది ఒక మానసికమైన జబ్బు. జ్ఞానికి ముంచు కొనండి. వ్యాప్తి జీవనహితము; సంకుచితమంతా మరణము. ప్రేమ ద్వారా అందరినీ నీలో ఇముడ్చుకో....

"ఆత్మవత్సర్వ భూతాని" (అన్ని జీవులను నీవలె చూచుకొనుము) అనుబుషి వాక్యం పుస్తకాలకు మాత్రమే పరిమితమా ? ఆచరణలోనం కాదా ?

మదాసులో ఎన్నివేల మంది హరిజనులు క్రైస్తవులుగా మారుతున్నారో యోచించండి. డబ్బు కాళపడి అలా మారుతున్నారని భావించకండి మీనుండి ఎలాంటి మన్నన లభించక పోవడం వలననే అలా జరుగుతున్నది".

70 ఏండ్లకు పూర్వం వివేకానందుడు చేసిన హెచ్చరికలు, వెల్లడించిన భావాలు నేడు సహితం ఎంతో ఉత్సాహాన్ని కలిగించి మనలను ముందుకు నడిపించగలవు !

మా పోషకులకు, మిత్రులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

రేడియోలకు డిస్ట్రిబ్యూర్లు

ఈస్టరన్ ఎలక్ట్రిక్ అండ్ ట్రేడింగ్ కంపెనీ
2588, కింగ్స్‌వే, సికింద్రాబాద్

మా వ్యాపార సంబంధీకులకు, ఏజంట్లకు ప్రయోజిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు !

హృదయపూర్వక అభినందనలను అందజేస్తూ ఇకముందు కూడా ఇంకా సమర్థవంతంగా వారి సేవ చేయడానికి కంకణం కట్టుకున్నాము.

ఆల్ ఇండియా జనరల్ ఇన్‌స్యూరెన్స్ కం., లి..

ప్రధాన కార్యాలయం : బొంబాయి
ఆంధ్ర ప్రదేశ్‌కు డివిజన్ కార్యాలయం :
సుల్తాన్ బజార్ సర్కిల్. హైదరాబాద్ - 1

జనరల్ ఇన్‌స్యూరెన్స్‌కు సంబంధించిన వ్యవహారాలన్నీ నిర్వహించబడును అగ్ని, మోటారు, మెరైన్, వ్యక్తిగత ప్రమాదాలు కార్మికుల నష్టపరిహారము, దొంగతనం రవాణాలో ఉండే డబ్బు ప్లేట్ గ్లాస్, యంత్రాలు చెడిపోవడం మొదలైనవి.

వివరాంకోసం 5937 నెంబరుకు ఫోన్ చేయండి

మా పోషకులందరికు సంక్రాంతి నందర్భంగా శుభాకాంక్షలందజేస్తున్నాము !

అనుమతి పొందిన Lambretta సేల్సు, సర్వీసు, స్పేర్స్,

Central DIESEL ENGINE తయారు చేయువారు, డిస్ట్రిబ్యూటర్లు

వీసుల విందు—కనుల పండువచేసే

AMZEL

అమ్‌జెల్ రేడియోను

కొనండి

సరికొత్త అమ్‌జెల్ రేడియోలు మా షోరూములో ఉన్నాయి
సిద్ధంగా ఉన్న స్టాకు నుంచి "హిమాలక్స్" రెఫ్రిజరేటర్లు ఇప్పుడు
సులభ వాయిదాల పద్ధతిని వరసమైన వరతులపై లభింపగలవు
ఇతర వివరాలకు:

ఇండియన్ కమర్షియల్ కంపెనీ (ప్రై) లిమిటెడ్
మహాత్మాగాంధీ రోడ్ — రాష్ట్రపతి రోడ్
సికిందరాబాద్
టెలిఫోన్ నెంబర్లు: 73774—74774

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్‌లోనే గాక భారతదేశంలో ఉన్న
ఫ్యాక్టరీలన్నిటికంటె పెద్దది
వైట్ క్రిస్టల్ పంచదార

"సీఫా" కన్జెక్షనరీ

స్వచ్ఛమైన, రుచికరమైన స్వీట్లు, టాఫీలను ఆరోగ్యసూత్రాలపై
అతి నవీన ఫ్యాక్టరీలో తయారుచేయువారు

: ప్రధాన కార్యాలయం :
ఫతేమైదాన్ రోడ్, పి.బి.నెం.1 ఖైరతాబాద్, హైదరాబాద్.
కేబుల్స్, గ్రామ్స్ : "Sugar" టెలిఫోన్ నెంబర్లు : 34059; 33177; 33485; 33486

కన్జెక్షనరీ:
అజామాబాద్, హైదరాబాద్ ఫోన్ : 34450

ఫ్యాక్టరీ:
షక్కర్ నగర్, సెంట్రల్ రైల్వే

అంగరక్ష !

మన శరీరాన్ని కాపాడుకోటం ఎలా?

"ఆయురారోగ్యాభి వృద్ధిరస్తు" అని దీవిస్తారు పెద్దలు. నిజానికి ఆయుష్యంకన్నా ఆరోగ్యమే ప్రధానమేమో అనిపిస్తుంది. ఆరోగ్యం లేని ఆయుష్యం తావిలేని పూవులా నిరర్థకమేగా? అందుకనే మనశరీరం ఆరోగ్యంగా, ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యంమానవాభ్యుదయానికి జాతి అభ్యున్నతికి తొలిపేరు. ఆరోగ్యం అంటే కేవలం రోగం లేకపోవటం కాదుసుమండీ. ఆరోగ్యానికి కొండగుర్తులు మూడు: పూర్తిగా పెరిగినదేహం, సంపూర్ణంగా వికసించిన మనస్సు, పరిపక్వమైనఆత్మ. సాధారణంగా ఆరోగ్యమైనదేహంలోనే ఆరోగ్యమైన మనస్సు ఉండగలదు. అనుదిన జీవితంలో కిందనున్న ఆరోగ్య జీవన సూత్రాలను పాటించి జీవితాన్ని పూలబాటలా, వెన్నెల సోనలా చేసుకోటంమన కర్తవ్యం. ఆరోగ్యమే మహాభాగ్యం సుమండీ!

1. కొన్ని జీవానువుల సముదాయం ఒక ధాతువు. కొన్ని ధాతువుల సముదాయం ఒకమండలం. కొన్ని మండలాల సముదాయమే మనశరీరం. శరీరంఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిమండలమూ, ప్రతీ ధాతువూ, ప్రతిజీవాణువూ ఆరోగ్యంగాఉండాలి. ఏఒక్క అవయవమూ ఎక్కువగానీ, ఏఒక్కభాగమూ తక్కువగాని భావించటం పొరపాటు.

2. మనిషిఆరోగ్యం ఒకతులాభారం. ఈతూగులో ఒకవైపు అంతరంగ పరిస్థితులూ, మరొకవైపు పరిసర పరిస్థితులూ తులతూగుతూఉంటాయి. అంటే వ్యక్తి ఆరోగ్యంమీద సంఘం ఆరోగ్యమూ, సంఘం ఆరోగ్యంమీద వ్యక్తి ఆరోగ్యమూ పరస్పరం ఆధారపడి ఉంటాయి. వ్యక్తి ఆరోగ్యంగా ఉంటేనే సంఘమూ, సంఘం ఆరోగ్యంగా ఉంటేనే వ్యక్తి ఆరోగ్యంగా ఉండగలరనే సత్యం మనమందరమూ గుర్తించాలి.

3. మనదేహంలో జీర్ణేంద్రియ మండలం, రక్త ప్రసరణ మండలం, శ్వాసేంద్రియ మండలం బహిష్కరణమండలం, నివాళ గ్రంథుల సముదాయం నాడీ మండలం వగైరాలు ఉన్నాయి. కేంద్ర నాడీ మండలంలో ముఖ్యభాగమైన మెదడు ఈ మండలాలన్నింటికీ అధ్యక్షత వహిస్తుంది. ఈ మండలాలకు ఒకదానికొకటి పరస్పర సంబంధం ఉన్నది. అందుకని ఏ అవయవాన్ని ఎలా జాగ్రత్తగా కాపాడుకోవాలో ముసుముందు వివరిస్తాను. ఈ సూచనలను పాటించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోటానికి ప్రయత్నించాలి.

4. ఆహార విహారాల విషయంలో జాగ్రత్త వహించాలి, లేకపోతే ఆరోగ్యం దెబ్బతింటుంది.

5. శరీరం పెరుగుదలకూ, ఆరోగ్య రక్షణకు పుష్టికరమైన సమికృతాహారం అవసరం. ఆహార పానీయాలవల్ల వ్యాపించగల వ్యాధులేవో గుర్తించి ఇవి రాకుండా రక్షించుకోవాలి.

6. ఆహార నియమాల ఉల్లంఘన ఆనారోగ్యానికి ముఖ్యకారణం,

7. మంచినీరు, మంచి ఆహారం ఎలా అవసరమో, మంచిగాలికూడా ఆరోగ్యరక్షణకు అలాగే అవసరం. ఇళ్ళు విశాలంగా ఖాళీ స్థలాలలో గాలిసరఫరాకు వీలుగా ఉండేలాగా ఉంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

8. గాలిద్వారా అనేక మలినాలూ, వ్యాధి క్రిములూ వ్యాపించగలవని గుర్తించదగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

9. మనదేహానికి వ్యాయామంచాలా అవసరం. దీనివల్ల రక్తప్రసరణ చురుకుగా జరిగి అన్ని అవయవాలకు రక్తం విరివిగా సరఫరాంచి, ప్రతిజీవాణువుకూ ప్రాణవాయువు అధికంగా అభిస్తుంది. వ్యాయామానికి కూడా వేళా పాళా మొదలైన నియమాలు ఉన్నాయి. వీటిని పాటించి కాయాన్ని ఉక్కుశరీరంలా చేసుకోవచ్చు.

10. మనశరీరం మంచిని గ్రహిస్తుంది; చెడును విసర్జిస్తుంది. ఆహారం జీర్ణమై అందులోని సారం రక్తంలో కలిసి వంటబడుతుంది. నిస్సార పదార్థాలు స్వేద మలమూత్ర రూపంలో బహిష్కరించ బడుతాయి. జీర్ణక్రియ ఎంతముఖ్యమైనదో బహిష్కరణ క్రియ కూడా అంతముఖ్యమైనదే సుమండీ. అనవసరపదార్థాలు పొంట్లోపేరుకుపోతే దానికి అంతుపేదీ? అందుకనే స్వేదమల మూత్ర విసర్జనకు దోహదమిచ్చే మెలకువలు గుర్తించాలి.

11. మల మూత్రాలలో విస్పార పదార్థాలతోనహా వ్యాధిక్రిములు విసర్జించ బడతాయి. కనుక వీటి బహిష్కరణ విషయంలో జాగ్రత్త వహించకపోతే మనం వ్యాధుల వ్యాప్తికి కారకులమవుతాం.

12. చర్మానికి చమట పోసినప్పుడు ముఖ్యంగా వేసవికాలంలో-చర్మాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే చర్మవ్యాధులునచ్చినెలలూ, కాలాలూ వేధిస్తాయి.

13. శరీరానికి వ్యాయామమూ పరిశ్రమా ఎలా అవసరమో నిద్రా, విశ్రాంతీ కూడా అలాగే చాలా అవసరం.

14. అన్ని విషయాలలోనూ అతి సర్వత్ర వర్జయేత్" అనే అమర సూత్రానికి అవలంభించటం ఆరోగ్య జీవనానికి అత్యవసరం. ఎన్నడూ ఏపనిలోనూ మానవుడు అతికిపోరాదు.

15. ఆత్మనిగ్రహం ఆరోగ్య సాధనానికి ఒక ముఖ్యసోపానం. ఆరోగ్యానికి భంగం కలిగించగల ఆహార పానీయాలకూ, విషయబాంధవులకూ, భావోద్రేకాలకూ దూరంగాఉండి నిగ్రహించుకొనగల వ్యక్తికి ఆయురారోగ్యాలు అనివృద్ధి కాగలవు. ఈ ఆత్మ నిగ్రహాన్ని లేకపోవటం వల్ల నే చాలామంది గుండెజబ్బులకూ, నరాల బలహీనతకూ గురి అవుతున్నారంటే నమ్మండి.

16. ఆరోగ్య జీవనం అనే మేడకు అలవాటు ముఖ్యమైనపెట్టు. అలవాటు మనిషిప్రకృతిలో భాగమైపోతుంది. కనుక, అలవాటును రెండవ ప్రకృతి అంటారు. అలవాటు రెండువైపులా సదుమకల కత్తిలాంటిది. ఇది మంచి విషయాలలో మంచిమార్గంలో ఏర్పడితే మనిషికి మరింత మంచిని కలిగిస్తుంది. ఇది చెడు విషయాలలో చెడు మార్గంలో ఏర్పడితే మనిషిని మరింత చెడగొడుతుంది. అందుకని నిత్యకృత్యాలలోనూ, విచారాహార విహారాలలోనూ సదలవాట్లను సోపానాలుగా చేసుకుని ఆరోగ్య సౌధాగ్రానికి ఎక్కిపోవాలి.

17. మలినాలలో వ్యాధిక్రిములుంటాయి కనుక, మన శరీరాన్ని, ఆహార పానీయాలనూ, ఇళ్ళువాకిళ్ళనూ, పరిసర ప్రాంతాలనూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈక్రిములు గాలిద్వారా నీటిద్వారా, ఆహారాలద్వారా దుస్తులు వగైరా వస్తువులద్వారా, రోగుల ద్వారా వ్యాపిస్తాయని గుర్తించి వీటి వ్యాప్తిని అరికట్టే సాధనోపాయాలను అవలంభించాలి.

18. క్రిములవల్లా ఆహారలోపాల వల్లా వచ్చేవ్యాధులమాట యిలా ఉండగా కొన్నిరోగాలు పుట్టుకతోనే వస్తాయి. వీటిలోకొన్ని వంశపారంపర్యంగావచ్చేవి ఉన్నాయి. జాతముత్తాతలలో, తల్లిదండ్రులలోఉన్న వ్యాధులు సంతతికి సంక్రమించే అవకాశం ఉన్నది. "వీరకాయపిచు"లాగా దగ్గరి రక్తసంబంధంకల యువతీయువకులు వివాహం చేసుకుంటే ఈ అవకాశం మరీబలిష్టమవుతుంది. కాబట్టి మేనరికాలూ, దగ్గరి సంబంధాలూ మానటం ఆరోగ్యశాస్త్ర రీత్యా శ్రేయస్కరం.

19 వ్యక్తిగతమైన విషయాలలో శ్రద్ధ వహించటం ఎంత ముఖ్యమో సాంఘిక విషయాలలో శ్రద్ధవహించటం అంతకన్నా ఎక్కువ అవసరం. కుటుంబం, సంఘం, గ్రామం దేశం- ఆరోగ్యం మీద వ్యక్తిఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. గ్రామం పరిశుభ్రత, మంచిగాలి సరఫరాలు అనుకూలమైన పరిస్థితులూ, మంచినీటివసతి పుష్టికరమైన సమికృతాహారం, ముసుగునీటి వినియోగ పద్ధతులు. మలమూత్ర విసర్జన మార్గాలూ ఆరోగ్య జీవన పథంలో మైలురాళ్ళు అని అందరూగుర్తించాలి. ప్రతి అంగాన్నీ రక్షించు కోటానికి వాటం వారం ఇచ్చే అత్యవసర మైన సూచనలూ, పలహారాలూపాటించిఆరోగ్య భాగ్యాన్ని పొందండి. పాఠకుల సందేహాలకు జవాబులుకూడా ఈ పేజీలో ఇవ్వబడాయి.

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

(రేవ పేజీ తరువాయి)

వ్యంగ్యంగా. అయినా అతని మనసులో ఓ మూల బాధగానే వుంది

"అతడొక అమాయకుడు అతడ్ని చూస్తే నాకు జాలేస్తుంది అది సరే.... అతని గొడవ వదిలెయ్! మీ వాళ్లు నీ కోసం ఏవో సంబంధాలు చూస్తున్నారని విన్నాను నిజమేనా?" అంది "నిజమే! నేనుమాతృం గట్టిగా. చేసుకోనని చెప్పేశాను కానీ, మా నాన్న బలవంతంవల్ల వచ్చిన సంబంధ మలా చూచి, పిల్ల బాగుండ లేదని వొంకతో తిరుగ గొడ్తున్నాను" అన్నాడు రాజారావు "ఎంత కాలం యిలాగ? మరి.... మన విషయం మీ నాన్న గారితో ఎప్పుడు చెపాపు రాజా!" అంది రమణ లాలనగా. "చెప్పాగా!..... ఈ సంవత్సరం పైనలియర్ అయిపోయిందంటే మా నాన్నతో నేనటనే చెప్పేసి మన వివాహం ఏర్పాటు చేయిస్తాను" అన్నాడు రాజారావు ఆమెకు సమాధానంగా.

"పిక్చర్‌కు పోదామా?" అన్నాడు

"ఓ!....." అంది రమణ లేచి నుంచుంటూ.

"మరి..... మీ యింట్లో....." పగంలోనే ఆగిపోయాడు రాజారావు

"ఓ..... అదా నీభయం—ఇంట్లో ముందుగానే జాగ్రత్త పడ్డాను. మా కాలేజీలో వాటకాలున్నాయి రాత్రి వదింటి కొస్తాను, అని చెప్పాను" అంది రమణ సంతోషంగా

"నాకు తెలుసు....నువ్వుముందుగానే అన్ని ఏర్పాట్లూ చేసుకుంటావని" అన్నాడు రాజారావు నవ్వుతూ.

ఇద్దరూ బయలుదేరారు పార్కు నుంచి.

* * *

"హల్లో....నమస్తే!" అన్నాడు శ్రీనివాసరావు. స్నేహితురాలితో కలసి, మొదటి ఆట సినిమానుంచి వస్తున్న రమణను చూసి

"నమస్తే....?" అని తిరుగు నమస్కారాన మిచ్చింది రమణ

"కులాసాగా వున్నారా?" అని ప్రశ్నించాడు.

"మీ దయవల్ల కులాసాగా నే వున్నాను" అంది.

"మీరు పాప్ అయ్యారా?" అన్నాడు శ్రీనివాసరావు

"పాసయ్యానండి....మీరు?" అని తిరుగు ప్రశ్న వేసింది రమణ

"పాసయ్యానండి!" అన్నాడు శ్రీనివాసరావుఆనందంగా. సంగాత్మ్య లేవన్ను చెప్పింది రమణ.

"కాంక్షు!" అన్నాడు శ్రీనివాసరావు.

"చూడండి .... మీరీవిధంగా వెంట బడటం ఏమీ బాగాలేదు!" అంది రమణ కొంచెం మందలింపు ధోరణిలో.

"నే నిప్పుడేం చేశానండి....మీరంత బాధపడటానికి?" అన్నాడు శ్రీనివాసరావు బాలిగా.

"ఇంకా ఏం చెయ్యాలండి! ఇలా వెనక వస్తే చాలదూ? ఎవరైనా చూసే ఏమనుకుంటారు? మా తీవిగా లేదా మౌనాయో కొంచెమైనా ఆలోచించారా? మీరూ చదువుకున్న వారేగా!" అని సమాధానంకోసం ఎదురు చూచింది రమణ.

శ్రీనివాసరావు మౌనం వహించాడు.

రమణ "దయచేసి ఇంకఎప్పుడూ వంకరించకండి. ఇలా అన్నానని ఏమీ అనుకోకండి" అనేసింది.

"మంచిదండి!" అన్నాడు శ్రీనివాసరావు ముందుకు సాగిపోతూ బాధగా.

* * *

రాజారావు తండ్రి రంగారావుగారు. ఆయన భార్య పేరు కనకమ్మ. రంగారావుగారు కాలేజీ ఆఫీసులో హెడ్ గుమాస్తాగా పని చేస్తున్నారు.

రమణ యింటి ఎదురుగా వున్న డాబాలో రంగారావుగారు కుటుంబంతో వుంటున్నారు

రమణ రంగారావు గారింటికెళ్లింది. "కనకమ్మగారూ!" అని పిలిచింది. "లోపలుకురా రమణా! బయటనుంచే పిలుస్తున్నావేమిటి?" అంది కనకమ్మగారి కంచుకంఠం వంటింట్లో నుంచి

రమణ లోపలకు వెళ్లింది. "కనకమ్మగారూ! మీ వినిమయిషి రాలేదాండి?" అని అడిగింది

"రాలేదమ్మా!"అంది కనకమ్మగారు

"అయితే.... వెళ్లొస్తానండి!" అంది రమణ బయలుదేరుతూ.

"కాసేపు కూర్చోవమ్మా!" అని, "మీ అమ్మగారేం చేస్తున్నారేమిటి?" అంది కనకమ్మగారు,

"మా అమ్మ ఇప్పుడే వంట మొదలు పెట్టిందండి!" అంది రమణ.

మీ అమ్మతో-మా రాజాకి సంబంధం స్థిరపరచామని చెప్పమ్మా!"

"పెళ్లి కూతు రెవరండి?" అంది ఆతృతగా రమణ మధ్యలో అడ్డంవచ్చి.

"కాకినాడలో ఒక డాక్టరు గారి అమ్మాయి. అబ్బాయి కూడా చూశాడు పిల్ల నచ్చింది వీలైతే రేపు మామమానంలోనే ముహూర్తం పెట్టించేద్దామను కొంటున్నాం" అంది ఆవిడ

రమణ తూలి ముందుకు పడబోయి గుమ్మం పట్టుకొని ఆగింది. అదిచూచి, కనకమ్మగారు కంగారుగా "ఏమమ్మా, ఒంట్లో బాగాలేదా?" అంది

"బాగానే వుందండి!....కొద్దిగా పైత్యంచేసి....కళ్లుతిరిగాయి. అంతే.... వెళ్లొస్తానండి!" అంది రమణ నవ్వటానికి ప్రయత్నిస్తూ

"మీ అమ్మతో చెప్పమ్మా! వీలైతే సాయంకాలం ఒకసారి రమ్మను" అంది కనకమ్మగారు.

"అలాగేనండి!" అంటూ త్వరత్వరగా వెళ్లిపోయి రమణ అక్కడనుంచి.

* * *

కిటికీలో కూర్చుని దీర్ఘాలోచనలో మునిగి వున్న రమణకు ఒక చిన్న గులకరాయి వచ్చి తగిలింది ఆ వెనుకనే "రమా!" అన్న సన్నని పిలుపు కూడా వినవచ్చింది రమణ ముఖం ప్రక్కకు తిప్పుకొంది

"ఈ ఉత్తరం చదవుకో" అంటూ మడిచి వున్న ఒక కాగితాన్ని లోపలకు వేశాడు. రాజారావు

ఆమె ఉత్తరం తీసుకోవటానికి కొంత సేపు సంశయించింది. చివరకు తీసుకొని ఉత్తరాన్ని తెరచింది.

"రమా!

నిన్నటి కథ అలా పిలచే అర్హతకోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఉదయమే కాకినాడ నుంచివచ్చాం. నేనూ మా నాన్నాను. అక్కడ ఒక సంబంధం చూచాం. అది అన్ని విధాలా మా నాన్నగారికి నచ్చింది. నాచేత బలవంతంగా ఒప్పించారు. ఒప్పుకోక తప్పలేదు. ఏం చెయ్యను? విధి మనకు ప్రతికూలమైనప్పుడు మనం చేయగలిగే దేమీ వుండదు. ఇక విషయాలన్నీ వివరంగా వ్రాయలేను. సాయంకాలం పార్కులో రోజూ మనం కూర్చొనే చోటికి రా. బహుశః నాపై ప్రయోగించి, రావటం మానుతావేమో! దయచేసి. ఇదే మాత్రం చెయ్యకు నీకు పరిస్థితులను వివరించలేక పోయానే అనే వ్యథతో జీవితాంతం నన్ను కుమిలేలా చెయ్యకు సాయంకాలం తప్పకుండా వస్తావని నమ్ముతున్నాను.

"రాజా"

ఉత్తరం చదువుకొంది రమణ, మరో మారు చదివింది. సాయంకాలం పార్కుకు వెళ్లటమో-మానడమో నిర్ణయించుకోలేకపోయింది చాలసేపు. చివరకు "నీకు పరిస్థితులను వివరించలేకపోయానే అనేవ్యథతో జీవితాంతం నన్నుకుమిలేలా చెయ్యకు" అనే వాక్యం ఆమెను పార్కుకు వెళ్లటానికే కృతనిశ్చయురాల్ని చేసింది

"నువ్వు రావేమోనని భయపడ్డాను, అన్నాడు అంతవరకూ ఆమెరాకకోసం ఎదురుచూస్తున్న రాజారావు రమణతో. ఆమె ఏమీ సమాధానమీయలేదు. వచ్చి కూర్చుంది.

"నాని నా హం నిశ్చయమైందని మ అమ్మ చెప్పిందికదూ!" అన్నాడు రాజారావు

రమణ మౌనంగా వూరుకొంది.

"ఉదయం మాఅమ్మ చెపుతూంటే లోపల గదిలోంచి విన్నాను." ఆమె కళ్లల్లో నీళ్లు నిలిచాయి. ప్రక్కకు తిరిగి కళ్లు తుడుచుకుంది. డాక్టరుగారి తండ్రి మా నాన్న గారిని చిన్నప్పుడు చదివించి వృద్ధిలోకి తీసుకొచ్చారట. ఆయన మా నాన్నను తన కన్న కొడుకుతో సమానంగా చూచేవారట. అందుకని ఆ సహాయానికి కృతజ్ఞతగా డాక్టరుగారి అమ్మాయినిని నేను వివాహం చేసుకోవాలని, నిర్ణయించారు, మా నాన్నగారు,

రాజారావు కొంచెంసేపు ఆగేడు. ఆమె ఒకనిట్టూర్పు విడిచింది. అతడు మళ్లీ ప్రారంభించాడు—"డాక్టరు గారికి ఇద్దరూ కూతుళ్లు. పెద్దమ్మాయి బి.ఏ. పాసైంది. చిన్నమ్మాయి స్కూలు ఫైనలు చదువుతోంది అ అమ్మాయిని నేనుకోమన్నారు నన్ను. పెద్దమ్మాయి నైతే చేసుకుంటా నన్నాను. వాళ్లు అంగీకరించరనే నమ్మకంతో. కాని.... వాళ్లు ఒప్పుకున్నారు, నా అదృష్టం బాగుండక"

ఆమె లేచి వెళ్ళటానికి ఉద్యుక్తురాలైంది.

ఏహుళ..... ఇదే మన ఆఖరి .... ఆతడింక మాట్లాడలేక పోయాడు.... ఆమె పొర్లివచ్చే కన్నీరు బావుకుంటూ వెళ్లిపోయింది.

రాజారావు ఆమె వెళ్లిన వైపు చూస్తూ చిరునవ్వు నవ్వుకుని, జేబులోంచి సిగరెట్టు పెట్టె తీశాడు.

* * *

"ఏమేక్! ఇలారా! ఓ శుభవార్త విమరుగా రెండడుగులు ముందుకు అంటూ వంటింట్లోని భార్యను కేకవేశారు జగన్నాథంగారు కోటు విప్పుకుంటూ.

"ఏమిటండి-ఆ శుభవార్త" అంటూ చేతిని చెంగుకి తుడుచుకుంటూ వచ్చింది సుందరమ్మ.

"మన.... రమణకి మంచి సంబంధం వచ్చిందే," అన్నారు. జగన్నాథంగారు సంతోషంగా.

"ఏవూరండి..... అబ్బాయి ఏం చేస్తున్నాడు?" అంది సుందరమ్మగారు ఆతృతగా

"బెజవాడలో వెంకటాప్రవూగారని, ఓ పెద్ద పేరున్న ప్లీడరుగారి అబ్బాయి అబ్బాయి ఎమ్.బి.బి.ఎస్. ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు. వాళ్ల దిమంచి సాంప్రదాయంగలకుటుంబం ఆస్థికూడా బాగానేవుంది అబ్బాయి చాలా బుద్ధిమంతుడేట తెలివైనవాడట. వాళ్లు అమ్మాయిని చూడటానికి వస్తారట. రేపు ఆదివారం. విదియనాటికి వస్తున్నామని వ్రాశారు" అన్నారు జగన్నాథంగారు, గుక్క తిప్పుకోకుండా.

"మీరు చెప్పినవన్నీ బాగానే వున్నాయి. మరి.....అబ్బాయి ఎలా వుంటాడో!" అంది సుందరమ్మగారు సందేహంగా.

"నిజం చెప్పాలంటే..... అబ్బాయి చాలాఅందంగా వుంటాడు ఏలాగైనా మన శాస్త్రిగారు తెలివైనవాడు. ఇదిగో....ఫోటోకూడా తెచ్చాడు" అంటూ భార్యకు ఫోటో ఒకటి అందించారు. జగన్నాథంగారు

సుందరమ్మ ఫోటోచూసి, సంతృప్తిగా. "బాగానే వున్నాడండి!" అంది.

* * *

వధువు, వరుడు వీటిలో మీద కూర్చున్నారు. బ్రాహ్మణులు మంత్రాలు చదువుతున్నారు. ప్రక్కన మంగళ వాయిద్యాలు మోగుతున్నాయి ముహూర్తానికి ఇంకా కొన్ని క్షణాలు సమయముంది.

"ఆపండి" అన్నారు వెంకటాప్రవుగారు తీవ్రస్వరంలో, పెళ్లంటనే హడావుడిలన్నీ ఆగిపోయాయి. బ్రాహ్మణులు తమ కంఠాలను ఆదుపులోకి తెచ్చుకున్నారు

ఈ పెళ్లి "జరగటానికి వీల్లేదు" అన్నారు వెంకటాప్రవుగారు కచ్చితంగా.

"ఏమిటండీ?.... ఏం జరగిందిప్పుడు" అన్నారు. జగన్నాథంగారు ఆతృతగా.

"ఇంకా ఏం జరగాలండీ? .....జరిగింది చాలదూ?" అన్నారు వెంకటాప్రవుగారు చెలరేగి.

జగన్నాథంగారు కొంచెం చిరాకుగా" సంగతి చెప్పకుండా ఏమిటండి-ఆ ఆవేశం?" అన్నారు.

వెంకటాప్రవుగారి కోపం ద్విగుణీకృతమైంది,

"చెప్పేదుకేముందండి ..... మీ అమ్మాయి, నిన్న మొన్నటి వరకూ ఒక కాలేజీ కుర్రాడితో గ్రంథం నడిపిందనే విషయం మాకిప్పుడే తెలిసింది. చూశారా? ఇంతకన్నా ఇంకా ఏమన్నా కావాలా?" అన్నారు.

"చూడండి బావగారూ.....ఎవరో గిట్టనివాళ్లు మీకలా చెప్పివుంటారు. ఇలాంటి వన్నీ నమ్మి....."

జగన్నాథంగారి మాట మధ్యలోనే తుంచివేసి, "ఎలాంటి వన్నీ నమ్మమంటారు? మీరు చెప్పేవన్నీ నమ్మమంటారా? ముందర మేమూ, ఎవరో కిట్టని వాళ్లు కల్పించారనుకున్నాం. కాని.....యిక్కడే చదువుతున్న మా బంధువులబ్బాయి ఒకడు చెప్పాడు. ఇంకా చాలామంది చెప్పారు. మాపిల్ల వాడికి పెళ్లికాదనే భయం మాకేం లేదు. ఇంక మేం వెళ్తాం. అబ్బాయి.... నిశ్చయం..... లేదనో! పోచాం..... ఏదో..... సంప్రదాయంగల కుటుంబమనుకున్నాను ఆ శాస్త్రిగారి ఆఫోరింపువిని" అన్నారు. వెంకటాప్రవుగారు.

"బావగారు!" అన్నారు జగన్నాథంగారు బాధ్యేయపడుతూ.

ఇంకా ఏం బావగారు..... అని వేశారు వెంకటాప్రవుగారు.

"చూడండి....పీటలమీద పెళ్లిచెడిపోతే మళ్లీ మా అమ్మాయికి వివాహం కాదు. ఆడపిల్ల తండ్రిని బ్రతిమాల్తున్నాను" అంటూ చేతులు వుచ్చుకున్నారు జగన్నాథంగారు.

చేతులు విదిలించేసుకొని కొడుకు రెక్కపుచ్చుకొని, బయటకు తీసుకెళ్లే వెంకటాప్రవుగారు.

"బావగారు!....." అంటూ వెనుకనే బయలుదేరారు. జగన్నాథంగారు

"ఆగండి." అని వినిపించిందొక కంఠం

జగన్నాథంగారు అచేతనంగా నిలబడిపోయారు.

శ్రీనివాసరావు ఆయన దగ్గరకు వచ్చాడు." మీకు అభ్యంతరం లేకపోతే మీరూ మీ అమ్మాయి అంగీకరిస్తే.... ఈ ముహూర్తానికే మీ అమ్మాయిని నేను వివాహం చేసుకుంటాను. నేనూ మీ కులం వాడినే .... కాదా అంటే.... మీ అంత సిరిమంతుడ్ని మాత్రం కాదు అన్నాడు. జగన్నాథంగారుఆశ్చర్యంగా ఆతడి ముఖంలోకి చూచారు. "నే నే మైనా పొరపాటు మాట్లాడివుంటే .... క్షమించండి. అంటూ వెనుదిరిగాడు శ్రీనివాసరావు.

జగన్నాథంగారు తెరుకుని "అబ్బాయ్! ఇటురా నాయనా!" అన్నారు.

శ్రీనివాసరావు దగ్గరకు వచ్చాడు.

"చూడు నాయనా! నేనుడిలా సమయానికి వచ్చి, నా పరువు కాపాడేవు. నీ వంటి అల్లుడ్ని పొందటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు. జగన్నాథంగారు.

రమణ తలఎత్తి, కళ్లు తుడుచుకొని చూచింది.

ఆమె బాటుకళేంద్రు కాంతితో నిండాయి. ఆమె రెండు చేతులు ఎత్తి నమస్కరించింది.

తెలుగునాట సంక్రాంతిశోభ

మాయ తెలియని మనస్సు

చైనా యుద్ధ విరమణ కారణాలు

(3వ పేజీ తరువాయి)

మన సైనికులు పోరాటం తొలి రోజుల నుంచీ కూడా వెంకింగ్ ప్రభుత్వం వేసుకున్న లెక్కలన్నిటినీ భగ్నం చేస్తూనే వచ్చారు ఇందుకు ఒక్క ఉదాహరణ తీసుకుందాం.

ముట్టమొదట చైనావారి దాడానికి గురిఅయినవారు అస్సాంరైఫుల్స్ దళంవారు వీరు పూర్తిగా సైనిక సిబ్బందికూడా కాదు. ఒకరకం సరిహద్దు పోలీసులుసరిహద్దులవెంబడిఅక్కడక్కడ కొన్నిచోట్ల వీరినిఅట్టిపెడుతూంటారు సాధారణంగా వారి సంఖ్యాబలం స్వల్పం అయినాకూడా వీరు ఎంతో అమోఘంగా చైనావారినిఎదిరించిపోరాడారు చైనావారిదాడిలోఅమొదటఉన్న అక్కసును అణగద్రొక్కారు. యావత్తు తూర్పాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాన్నీ వీలయితే ఇంకా దిగువ ప్రదేశాలని పూర్తిగా తుడిచిపెట్టెయ్యాలన్న చైనావారి ఊహలను భగ్నం చేశారు, ఈ అస్సాం రైఫుల్స్ దళంవారు మరొక ఉదాహరణ కూడా చెప్పుకోవచ్చు. వాలాంగ్ దగ్గర జరిగిన పోరాటంలో చైనావారు ఎంతో ఇరకాటంలో పడిపోయివారు. భారత భూభాగంలో ప్రతి అంగుళం మేరనేలనూ ఆక్రమించుకోవడానికి సైనిక బలగం ఆయుధ సామగ్రి ఆఖరయ్యే వరకూ పోరాడవలసి వస్తుందని తెలుసుకున్నారు. దాడి జరిపే సైన్యానికి ఇలాంటి పరిస్థితి అంటే ఎన్నటికయినా హడలెత్తించేదంగతే అంటే మనం మళ్లీ అసలు సమస్యకు వచ్చామన్న మాట. పైకి చూడటానికి చోద్యంగా కన్పించే ఈ ప్రశ్నకుసమాధానంకూడా చెపుతున్నా మన్నమాట. చైనా బలాలను కొంత ఉపసంహరించుకున్నారు. ఎందుకు

చెనక్కుతగ్గారూ అన్నది అసలు ప్రశ్న ఒక విషయం ఏమిటంటే మన సైనికులు బ్రహ్మాండంగా నిలబడి ఎదిరించి ప్రతిఘటించారు చైనా దాడిని

ఇలా జరుగుతుందని వారు ఊహించలేదు. ఇంకొకటి ఏమంటే ఈ ప్రదేశాన్ని మొదట్లో ఒకప్పుడు చైనావారికి అనుకూలంగా ఉన్నాయ్. కాని ఇప్పుడు అలాకాదు; చైనా బలాలే కనక పర్వత సీమలుదాటి మైదాన ప్రాంతాలలోకి ప్రవేశించి ఉన్నట్లయితే ధ్వంసమై పోతుంది వారి బలగం యావత్తూను. కారిఎత్తున ఒకసారి పరాజయం పొందారూ అంటే వారి గుండె నిబ్బరం సడలించలై పోయిఉండేది.

అడవులలో చెట్లూ పొదలూ లాంటివి మాటు పెట్టుకొని దెబ్బతీయటం, అపరిమితమయిన సంఖ్యాబలంతో వచ్చిపైన పడటం, మామూలుగా సైన్యాలు అటు ప్రక్కకు వెళ్లని ప్రదేశాలుగా చూసి అక్కడ సంఘర్షణలకు దిగటం, వీటన్నిటినీ మించి అవతలివారికి అనుమానం తగలకుండానే హఠాత్తుగావెళ్లి దుర్గాన్నానికి పూనుకోవడం, ఇవి చైనావారి యుద్ధతంత్రం ఇవన్నీ చేసి కూడా వారు శాశ్వతంగా ప్రణాళికను దక్కించుకోలేక పోయివారు. పరిస్థితులు తమకు ఎదురు తిరుగుతున్న సంగతిని వారు పసిగట్టారు.

మైదాన ప్రాంతాలలో గెరిల్లా పద్ధతి చాకచక్యం పనికి రాదు. నిష్ప్రయోజనం అయితీరుతుంది, చివరి మాట ఒకటి చైనా సైనికులు మన జవాన్ల మోనిరు కాదు ఎంతో తేడా వుంది. పై అధికారి ఒకడు పడిపోయినాడూ అంటే చైనా సైన్యానికి దిక్కుతోచదు. అయోమయం పాలయిపోతారు. కనక విషయం ఏమిటంటే ఆరంభంలో చైనావారికి అనుకూలంగా ఉన్న అంశాలు క్రమక్రమంగా తొలగిపోతున్నయ్. పూర్తిగా దెబ్బతినకుండా జాగ్రత్తపడాలంటే యుద్ధాన్ని మానివేయడమే సర్వోత్తమమయిన మార్గమని తెలుసుకున్నారు. అందుకే శాంతి శాంతి అంటూ కపట నాటకం ఆడుతూ ఎన్నో నయగారాలు పలుకుతూ యుద్ధాన్ని నిలిపివేశారు. చైనావారు.

కరిగే కలలు

కవీ! ఏం చేస్తున్నావ్! నీమీద నా కెంత కోపంగా ఉందో తెలుసా?.... లేకపోతే ఏమిటి నీ గొప్పన్!.... ఎంత నువ్వని పడిచస్తే మాత్రం, నీ ఇష్టం వచ్చినట్లుగ ఎంత కాలం ఆడిస్తావేమిటి?.... నేనేమైనా బొమ్మననుకు

వి. ఎస్. రమాదేవి

న్నావా!.... పెద్ద నువ్వే సర్వస్వం! నీవే శరణ్యం అనుకుంటున్నానని మహా విరగబిగుస్తున్నావులే....నీ అండ లేకపోతే నేను నిలవలేను కుంటున్నావేమో! నాకు నేను ఉండగలను లే....

"కోపం వచ్చిందా? ఎవరిమీద?" అని అడుగుతున్నావా హాయిగా ఇంకానాని? ఇంక ఎవరిమీద వస్తుంది. నీమీదే!.... "నా మీదా .... నేనెవర్నని నా మీద కోపం తెచ్చుకోవడం?" అంటున్నావా? ....నువ్వెవరివని కోపం తెచ్చుకుంటాను. నా కవివనే....లేకపోతే నా కేంపని.

"నీ కవినంటే" అంటున్నావా? ....నా కవినంటే కవివే, అంతే ఏమని చెప్పాలో తెలియడంలా నాకు...."ఓసి ఇంతేనా అని నవ్వుతున్నావ్ కదూ! పెద్ద "నవ్వేవులే...." కోపంతోపాటు, రోషంకూడా వచ్చినట్టుందే" అంటున్నావా? ఏమొస్తేనికెందుకు? నువ్వేమీ నన్నుచూచినవ్వక్కర్లేదు. "నాకు కాకపోతేఇంకెవరికికావాలి. నేను నీకవినిగా మరి" అంటున్నావా నిజమేలే....ఏదో వాగుతూ ఉంటాను! నువ్వేది వాగినా నేను వాగించేదేగా .... "నాకు బలే ముచ్చటగా ఉంటుంది. నువ్వు నా మీద అధికారం చలాయించడానికి ప్రయత్నిస్తే. అందుకని అప్పుడప్పుడు అలా అడుకుంటానుసుమీ!"అంటున్నావా! నా అజ్ఞానాన్నికూడా ఎంతఅందంగా కప్పిపుచ్చుకుంటావ్ కవీ నీవు "

కవీ! ఎంత ఆవేశంలో ఉన్నానను కున్నావ్!....నాకు నేనుగా నిలువలేక పోతున్నాను.... ఎన్నాళ్ళు నన్నిలా ఒంటరిగా వేరుగా పరీక్షిస్తావ్!.... పరీక్షకు మాత్రం అంతం లేదా? ఏమిటీ! ఎలా బాబూ నీతో.... కవీ ఎలా నీ నుండి దూరంగా ఉండను.... నీలో లీనమై పోయే మార్గమేది?.... గాలిలో హాయినై నిన్ను శాకనా! పూవు పరిమళాన్నై నిన్నలుముకోనా!.... చెప్పు మరి నన్ను నీ కెలా అర్పించుకోను?....

ఏమిటా చిరునవ్వు! అనును పాపం అంతా హాస్యమే నీకు! "ఏమిటంత జేలవయ్యావ్!" అంటున్నావా?.... పోనిద్దూ నీ ముందు ఎలా ఉంటే ఏం.... ఏ క్షణానికెలా ఉండాలి అని ఉంటే అలా ఉంటాను. నా కడ్డేమిటి?....

హాయిగ ఒళ్ళు విరిచుకున్నట్టుంటుంది అలా ఇష్టం ఒచ్చినట్టుగా ఉంటే నీ ముందు. అయినా నిజం చెప్పనా!ఒక్కొక్కసారి నీముందు గొప్పగా, తెలివిగా నటిద్దామని ప్రయత్నిస్తాలే.... ఎంత నీచేతిలో పావునని తెలిసినా, నా తెలివి తేటలు పడోగిద్దామని ప్రయత్నిస్తాను....నీవు మాత్రం ఏం తక్కువ వాడివి?.... చిరునవ్వు నవ్వుతూ నా పనిచేష్టలు చూసి చూడనట్టుగ గమనిస్తూ ఉంటావుగా.... అలా కొంతదూరం పోనిచ్చి ఒక్కసారిగా ఉప్పెనలో అయోమయంలో పడేస్తావ్. అంతే ఇక నీవు తప్ప నా కింకేమీ కనపడవు "ఎంత పచ్చిదాన్ని.... నీకు తెలియని తెలివితేటలు నా కెక్కడవి.... ఎంత అజ్ఞానంగా నాగొప్ప పదోఉందని చూపుతో పోయాను" అని నాలో నేను సిగ్గుపడతాను మేరు పర్వతం లాంటి నీ ముందు లజ్జతో తల దించుకుంటాను!

జాతీయ రక్షణనిధి సహాయార్థం

ఆంధ్రప్రదేశ్ కళాకారుల రక్షణనిధి సంఘం ఆధ్వర్యంలో

ప్రపంచ ప్రఖ్యాత నర్తకి

కుమారి కమల ఆమె సోదరీమణుల భరతనాట్య ప్రదర్శనాలు

జరుగుతాయి

జనవరి 16వ తేదీన
సా. 6-30 గంటలకు
సిర్పంపల్లిగాడి
నిజామాబాదు

జనవరి 18వ తేదీన
సా. 6-30 గంటలకు
భారతటాకీసు
మహబూబ్ నగర్

జనరల్ శ్రీనగేష్ ప్రధాన అతిథిగా ఉండడానికి దయతో అంగీకరించారు

జనవరి 22వ తేదీన సా. 6-30 గంటలకు

ప్రభుత్వ మహిళా కళాశాల థియేటర్

గుంటూరు

కలెక్ట రేట్లు, ప్రజా సంబంధాధికార్ల వద్ద టికెట్లు లభిస్తాయి

సంక్రాంతి శుభాకాంక్షలు !

నేడే చూడండి ! నేడే చూడండి !!

ఈగల్ ఫిల్మ్స్ వారి

ప్రొఫెసర్

(ఈస్ట్‌మన్ కలర్)

నటీనటులు: కమ్మీకపూర్, కల్పనా, లలితాపవార్, ప్రవీణ్ చౌదరి

సంగీతం : శంకర్ జైకిషన్ దర్శకత్వం : లేఖ్‌టాండన్

4వ సంయుక్త వారం !

రాయల్ -హైదరాబాద్ నటరాజ్ -సికిందరాబాద్

రోజు 3 ఆటలు : 2-30, 7-30, 10-30

ప్రకాష్-గుల్బర్గా సాదియా-పాలంగాణాబాద్

—మహేశ్వరీ రిలీజ్—

సంక్రాంతి శుభాకాంక్షలు !

నేడే చూడండి ! నేడే చూడండి !!

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

నటీనటులు . ఎస్. టి. రామారావు ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి.
గుమ్మడి నాగయ్య, ముక్కామల, ఎస్. వరలక్ష్మి. శ్రీరంజని (జూ)
మిక్కిలినేని. కాంతారావు ఛాయాదేవి, బాలసరస్వతి, చదలవాడ

నిర్మాత, దర్శకుడు : కె. వి. రెడ్డి, బి ఎస్. సి (ఆనర్స్)

ప్రభాత్ -హైద్రాబాద్ ప్యారడైజ్ -సికిందరాబాద్

రోజు 4 ఆటలు : 10-30, 2-00, 7-30, 10-45

ఎడ్వాన్స్ బుకింగ్ గలదు

రామా	మోహన్	హనుమాన్	సుందర్
వరంగల్	నిజామాబాద్	రాయచూర్	ఖమ్మం

—విజయా రిలీజ్—

నిరీక్షించండి !